


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

అనంతపురం
శ్రీ సత్యసాయి

బుధవారం, 01 అక్టోబర్ 2025

పేజీలు 15


ఉద్యోగికి అధికారినా
అధికారికి ఉద్యోగినా?

ఎటు చూసినా అవినీతి అక్రమల ఆరోపణలే

ఇది విద్యుత్ శాఖలో సర్వత్రా చర్చ

# ఎవరు ఎవరికి 'బినామీలు'!




సూది దారంలో దూరిందాలేక దారం సూదిలో దూరిందా అంటే ఏమని చెబుతాం. ఉన్నతంగా వ్యవహరించాల్సిన అధికారి బంట్రోతుకు బినామీ అయితే అదే బంట్రోతు ఉన్నతాధికారిగా వ్యవహరిస్తే ఏమని చెబుతాం. అవినీతి అక్రమాలు మాత్రం చాంతాడంతా మారి సునామీలు తలపిస్తున్నాయి. ఆ శాఖ ఉద్యోగులు మాత్రం ఎవరు ఎవరికి బినామీలు అన్నది పాలు పోక సమయం దొరికినప్పుడల్లా కార్యాలయంలో చర్చించుకుంటున్నట్లు వినికిడి.... ఆ వివరాలు ఒకసారి పరిశీలిస్తే...

**అనంతపురం టౌన్ మేజర్ న్యూస్:**

అనంతపురం జిల్లా కేంద్రంలోని విద్యుత్ శాఖ పరిధిలో విద్యుత్ శాఖకు సంబంధించిన కీలక ఉన్నతాధికారి వ్యవహారం తీవ్ర దుమారం రేపుతోంది. ప్రధానంగా ఉన్నతాధికారి వ్యవహార శైలిలో కిందిస్థాయి ఉద్యోగి కనుసన్నలలో మొత్తం వ్యవహారం కొనసాగుతోందని తీవ్రమైన విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఆయన గతంలో కళ్యాణదుర్గంలో విధులు నిర్వహిస్తున్న సమయం నుంచి ప్రస్తుతం అనంతపురం ఉన్నతాధికారిగా వచ్చే వరకు మొత్తం వ్యవహారాన్ని ఆయన కిందిస్థాయి సిబ్బంది చక్కబెట్టారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ వ్యవహారంలో అత్యంత కీలకంగా వ్యవహరించిన ఏ డి ఎం సెక్షన్ ఆఫీసర్ గా సర్కిల్ ఆఫీస్‌లో విధులు నిర్వహిస్తున్న ఆ సదరు ఉద్యోగి మొత్తం కీలక వ్యవహారాలలో ఉన్నతాధికారి కనుసన్నలలో నడుస్తున్నారని తెలిసింది. ఇదే విషయాలపై సొంత శాఖ వారే సదరు ఉద్యోగి చేస్తున్న పెత్తనాలపై దుమ్మెత్తి పోస్తున్నారు.

మిగతా 2లో

## సర్వశక్తి సమన్వితే దుర్గాదేవి నమోస్తుతే

### శ్రీ దుర్గాదేవి అలంకరణలో ఉరగాద్రి చౌడేశ్వరి దేవి



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా వివిధ ఆలయాల్లో అమ్మవారు మహాశక్తి రూపిని శ్రీ దుర్గాదేవి అలంకారములో దర్శనమిచ్చి భక్తులను అనుగ్రహించారు. ఆశ్వీయుజ శుద్ధ అష్టమి మంగళవారం పట్టణంలో కొండ దిగువున వెలసిన ఉరగాద్రి చౌడేశ్వరి అమ్మవారు మహాశక్తి స్వరూపిణి దుర్గాదేవి అలంకారములో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ చైర్మన్, ట్రస్టీ కొత్త శరత్ ఆదేశాల మేరకు వేకువ జాము నుంచే ఆలయ అర్చకులు అమ్మవారి అంతరాలయంలో మహాశక్తి రూపంలో కొలువుదీరిన దుర్గాదేవి అమ్మవారికి అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. అనంతరం ఉదయం నుంచి రాత్రి 9గంటల సమయం వరకు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని మహాశక్తి దుర్గాదేవి పూజల్లో పాల్గొన్నారు. ఆలయ చైర్మన్ కొత్త శరత్ పర్యవేక్షణలో ఆలయ నిర్వాహకులు భక్తులకు చక్ర పొంగలి, అన్న ప్రసాదాలు అందజేశారు. దుర్గముడు అనే రాక్షసుడిని సంహరించడానికి అమ్మవారు దుర్గగా అవతరిం చిందని పురాణాలు చెబుతున్నట్లు ఆలయ అర్చకులు భక్తులకు వివరించారు. పట్టణంలో జగదీశ్వరి ఆలయంలో అమ్మవారు దుర్గాదేవి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు పలు హెూమాలు


మిగతా 2లో

గ్లోబల్ సెకండ్ హ్యాండ్ మొబైల్ ఫోన్ల స్మగ్లర్లు వీరే!!

- కమర్షియల్ టాక్స్ , అధికారుల కల్లుగప్పి యదేచ్ఛగా మొబైల్ ఫోన్ విక్రయాలు!!

అనంతపురం నగరంలోని కమలానగర్‌లో నలుగురు కేటుగాళ్లు సెకండ్ హ్యాండ్ ఫోన్ల ను, అమ్మతు కోట్లకు పడగలెత్తారు ఢిల్లీ ముంబై విజయవాడ హైదరాబాద్ చెన్నై నుంచి గ్లోబల్ ఫోన్లు దిగుమతి చేసుకుంటూ ప్రతిరోజు లక్షల రూపాయలు సంపాదిస్తూ కోట్లకు పడగలెత్తినట్లు విమర్శలు ఉన్నాయి. గ్లోబల్ ఫోన్ల మోజులో పడి యువత ప్రతిరోజు మొబైల్ ఫోన్లను ఫైనాన్స్లో తీసుకొని కొన్ని రోజులు ఎంజాయ్ చేసి ఈ నలుగురు వ్యక్తుల వద్దకు తీసుకెళ్లి డబ్బులు కోసం వెళితే సగానికి సగం ధరకు వీరు, ఫోన్లను కొనుగోలు చేస్తూ, యువత నడ్డి విరుస్తున్నారు!

# అనంతలో ఆ నలుగురు



చెన్నై, విజయవాడ, హైదరాబాదు ముంబై నుంచి, గ్లోబల్ ఫోన్లు దిగుమతి!!!

రాష్ట్రవ్యాప్తంగా అనంతపురం నుంచి అమ్మకాలు!!

జీరో బిజినెస్ చేస్తూ కోట్లకు పడగలెత్తిన ఆ నలుగురు సెకండ్ హ్యాండ్ కేటు గాళ్లు!!

గతంలో పోలీసులు , కమర్షియల్ టాక్స్ అధికారులు,గట్టి నిఘా ఏర్పాటు చేసి కట్టడి ఇప్పుడు నిద్రమత్తులో అధికారులు ఉన్నారని విమర్శలు!!

**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్:** లక్ష రూపాయల ఫోను వీరివద్దే తీసుకుని అమ్మడానికి మరుసటి రోజు పోయినప్పటికీ సుమారుగా 20 నుంచి 30 వేల రూపాయలు తక్కువ రేట్ కి కొనుక్కుంటూ లక్షల లక్షలుసంపాదిస్తున్నారు, శాంసంగ్ ఫోను మార్కెట్లోకి వస్తే అమ్మకాలు చేయలేక మెయిన్ రోడ్‌లో ఉన్న

03

## వేతన వెతలు... పండగ పూట పస్తులే!!

04




## గొల్లపల్లి సుంకలమ్మకు.. దుర్గాష్టమి సందర్భంగా ప్రత్యేక పూజలు



**కూడేరు మేజర్ న్యూస్:** కూడేరు మండల వ్యాప్తంగా పలు గ్రామాలలో దుర్గాష్టమి పండు గను పురస్కరించుకొని మండల వ్యాప్తంగా పలు గ్రామాలలో గ్రామ దేవతలను ప్రత్యేక అలంకరణ తో గ్రామ దేవతలను ప్రత్యేకంగా పూజించారు. మండల పరిధిలోని కూడేరు, తలుపూరు రెండు గ్రామాల రోడ్డు మార్గాన మధ్యలో వెలిసియున్న గ్రామ దేవత గొల్లపల్లి సుంకలమ్మ ఆలయము నందు మంగళవారం దుర్గాష్టమి పండుగను పురస్కరించుకొని సుంకలమ్మ దేవతను వివిధ రకాల పుష్పాలతో సుగందాలతో, ఆకు పూజలు దుర్గాదేవి రూపములో అమ్మవారిని అలంకరించడం జరిగినది, ఈ సందర్భంగా ఆలయ పూజారి మద్దిలేటి మాట్లాడుతూ.దసరా శరన్నవ రాత్రుల పురస్కరించుకొని, మంగళ వారం తొమ్మిదవ రోజు విజయవాడ కనకదుర్గమ్మ, దుర్గాష్టమి శుభదినంగా ప్రత్యేకఅలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శన భాగ్యాన్ని అమ్మవారిని చేయడం జరిగింది.అమ్మ వారికి పుష్పాలతో, పట్టు వస్త్రాలతో, ఆభరణాలతో ప్రత్యేకంగా అలంకరించారు. ప్రత్యేక పూజ కార్యక్రమాలను, మహా మంగళ హారతి కార్యక్రమాలను నిర్వహించారు. శరన్నవ రాత్రుల సందర్భంగా అమ్మ వారిని దర్శించుకోవడానికి, కూడేరు మండలం, ఆత్మకూరు మండలాల నుండే గాక అనంతపురం జిల్లా నుండి భక్తులు భారీగా తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు.భక్తులు పెద్ద ఎత్తున తరలిరావడంతో, ఆలయ ఆవరణం భక్తులతో కిటకిటలాడింది. అమ్మవారిని దర్శించుకుని తమ మొక్కు బడులను అమ్మవారికి అందజేశారు. వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం ఆలయ కమిటీ సభ్యులు ఆలయ అర్చకుడు భక్తులకు ఏర్పాటు చేశారు.

## సర్వశక్తి సమన్వితే దుర్గాదేవి నమోస్తుతే

▸▸ మొదటి పేజీ తరువాయి

నిర్వహించి, భక్తాదులకు అన్నదాన సంతర్పణ కావించారు. అమ్మవారి దర్శనార్థం మహిళలు పెద్ద ఎత్తున హాజరై దుర్గాదేవి రూపంలో ఉన్న ఉరగాద్రి చౌడేశ్వరి అమ్మవారిని దర్శించుకుని తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## ఆత్మకూరు నుండి యాలేరు రోడ్డు అతలాకుతలం



**ఆత్మకూరు మేజర్ న్యూస్ :** ఆత్మకూరు నుండి మీదుగా కుడేరుకు వెళ్లే రహదారి గుంతల మయంగా తయారవడంతో వాహన చోదకుల బయానందాలకు గురవుతున్నారు. ఆత్మకూరు నుండి పి యలేరు మీదుగా రహదారి కంకర తేలి గుంతలమయం కావడంతో అనేకమంది వాహన చోదకులు ప్రమాదాలకు గురవుతున్నారు ఇటీవల ద్విచక్ర వాహనాలు ప్రయాణిస్తున్న వాహన చోదకులు సాయంకాలం సమయంలో ప్రమాదానికి గురై జిల్లా ఆసుపత్రికి తరలించిన విషయం తెలిసిందే అంతేకాకుండా ఇటీవల వేరుశనగ కట్టి లోడుతో వస్తున్న టాక్టర్ ఆత్మకూరు వద్ద ఉన్నపాటుగా బోల్తా పడింది దీంతో ఆ గడ్డిని తీసుకు వెళ్తున్న రైతు చాలా ఇబ్బందులు అయ్యాడు అయినప్పటికీ అధికారులు పాలకులు రోడ్లు పునరుద్ధరణ పై చర్యలు తీసుకున్న పాపాన పోలేదు ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతినిధులు చర్యలు చేపట్టాల్సిందిగా మండల ప్రజలు కోరుతున్నారు.

## ఎవరు ఎవరికి "బినామీలు"!

▸▸ మొదటి పేజీ తరువాయి

గతం లోనూ ఆయన అవినీతి అక్రమాలకు పాల్పడిన వ్యవహారంలో ఏసీబీకి పట్టుపడాల్సిన నేపథ్యంలో కీలకంగా వ్యవహరించి సదరు ఉద్యోగి ఆయనకు పూర్తి సహకారం అందించి తప్పించినట్లుగా విమర్శలు వినిపిస్తున్నాయి. అదేవిధంగా ఈ వ్యవహారంలో కీలకంగా వ్యవహరించిన సదరు ఉద్యోగికీ ఎలాంటి అనుమతులు లేకపోయినా అనంతపురంలో అన్ని విభాగాలకు సంబంధించి కీలకంగా వ్యవహరించే విధంగా సర్దుబాట్లు చేస్తున్నట్లుగా విమర్శలు వస్తున్నాయి. సొంత శాఖ వారే ఉన్నతాధికారి వ్యవహారం సదరు బినామీ అధికారి వ్యవహారంపై వారిద్దరి పై ఉన్నతాధికారికి కూడా ఫిర్యాదు చేసినట్లుగా వార్తలు వినిపిస్తున్నాయి.

మరో కథనంలో ఎవరా ఉద్యోగి ఎవరు అధికారి ఎవరు ఎవరికి బినామీ, వారిద్దరూ కలిసి సంపాదించిన అక్రమ ఆస్తులు ఎంత ఎక్కడెక్కడ నిక్షిప్తం చేశారు అన్న వివరాలను అత్యంత విశ్వసిఅన్న వివరాలను అత్యంత విశ్వసనీయా వర్గాల ద్వారా మరో కథనంలో "మేజర్ న్యూస్" వివరించే ప్రయత్నం చేస్తుంది.

# అపరిచితులతో అప్రమత్తంగా ఉండండి

### అర్బన్ సీఐ జయానాయక్



**రాయదుర్గం, మేజర్ న్యూస్:** మీ గ్రామాల్లోగాని, మీ పరిసరాల్లో గాని అపరిచిత వ్యక్తులు సంచరిస్తున్నట్లు తెలిస్తే అప్రమత్తం కావడంతో పాటు పోలీసులకు సమాచారం ఇవ్వాలని అర్బన్ సీఐ జయానాయక్ తెలిపారు. మండలంలోని చదం గ్రామంలో మంగళ వారం ఆయన వివిధ అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. సైబర్ నేరాలు, మహిళలపై లైంగిక దాడులు, చైన్ స్నాచర్లు. బాల్య వివాహాలు, ట్రాఫికర్, పేకాట, మట్కా బెట్టింగ్, గంజాయి తదితర అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని ఆయన సూచించారు. ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు తారస పడితే వెంటనే పోలీసులకు తెలియజేయాలన్నారు. అలాగే చట్టాలపై కూడా అవగాహన పెంపొందించుకోవాలని ఆయన తెలిపారు. రాత్రి పూట వాహహనాలకు, ఇళ్లకు తాళాలు వేసుకోవాలని, పిల్లలు, మహిళలు, వృద్ధులు ఒంటరిగా బయటకు వెళ్లవద్దని హెచ్చరించారు. దసరా సెలవుల నిమిత్తం సుదూర ప్రాంతాలకు వెళ్లే వారు పోలీసులకు సమాచారం ఇచ్చి వెళ్లాలన్నారు. పట్టణంలోని వార్డుల్లో గాని, గ్రామాల్లో గాని దుప్పట్లు, ఇతరత్ర వ్యాపారులు వచ్చినప్పుడు వారి నడవడికపై నిఘా పెట్టాలన్నారు. మీరు జాగ్రత్తగా ఉండి, సమాజ రక్షణ కోసం 9440901869 నెంబర్ ద్వారా పోలీసులకు సమాచారం ఇచ్చి సహకరించాలని ఆయన కోరారు.

# అర్హత లేకున్నా కిందిస్థాయి ఉద్యోగులపై బెదిరింపులు

**భర్త స్థానంలో విధులు నిర్వహిస్తున్న అనధికారిక అధికారి**

**ఆమెకు వత్తాసు పలుకుతున్న ఉన్నతాధికారిణి**

**తమపై ఆమె పెత్తనం ఏమంటూ తీవ్ర విమర్శలు**

**రోజురోజుకు దిగజారుతున్న ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి వ్యవహారం**




**అనంతపురం, మేజర్ న్యూస్ :** ఆలు లేదు చూలు లేదు కొడుకు పేరు సోమలింగం అని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఎలాంటి అధికారాలు లేకపోయినా కనీసం ఆమె ఉద్యోగి కూడా కాకపోయినా కిందిస్థాయి ఉద్యోగులను బెదిరించడంలో ఆమె తీరే వేరుగా మారింది. తాను చెప్పినట్లే వినాలని లేకుంటే మిమ్మల్ని ఇక్కడి నుంచి ఇతర ప్రాంతాలకు మారుస్తానంటూ బెదిరిస్తున్న ఆడియో క్లిప్పింగ్ ప్రస్తుతం వైరల్ గా మారింది. దీనికి తోడు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని ఉన్నతాధికారి తన కనీస బాధ్యతను మరిచి ఆసుపత్రిని పూర్తిగా గాలికి వదిలేసారని మొత్తం అధికారం అనధికారిక అధికారికి అప్పచెప్పారని దీనితో వైద్యులతో పాటుగా కిందిస్థాయి ఉద్యోగులు కూడా తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారని 25 రోజులలోనే ఆసుపత్రి పూర్తిగా దౌర్భాగ్యంగా మారిందంటూ విమర్శలు వెలువెత్తుతున్నాయి. దీనికి కింది స్థాయి ఉద్యోగులను అనేక విధాలుగా ఇబ్బందులకు గురిచేయడం వారిని బెదిరింపు ధోరణితో వ్యవహరిస్తున్న తీరుతో సర్వత్రా విమర్శలు వెలువెత్తుతున్నాయి. దీంతో కింది స్థాయి ఉద్యోగులు జిల్లా కలెక్టర్ ను కలిసి సదరు ఉన్నతాధికారుల తీరుపై తగిన చర్యలు తీసుకోవాలని పెద్ద ఎత్తున కోరుతున్నారు. ఉరవకొండలో నిర్లక్ష్యపు వైద్యానికి వైద్యుడిని సస్పెండ్ చేసిన ఘటన ఆధారంగా చేసుకొని నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో నిర్లక్ష్యపు విధులు నిర్వహిస్తున్న సదరు ఉన్నతాధికారుల తీరుపై చర్యలు తీసుకోవాలని పెద్ద ఎత్తున డిమాండ్ చేస్తున్నారు.

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో కిందిస్థాయి ఉద్యోగులపై అనధికారిక అధికారి పెత్తనం చలాయిస్తున్న వైనంపై సర్వత్రా విమర్శలు వెలువెత్తుతున్నాయి. భర్త స్థానంలో విధులు నిర్వహిస్తున్న అనధికారికంగా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో తిరుగుతూ కిందిస్థాయి ఉద్యోగులను ఉన్నతాధికారి కనుసన్నలలో వారిని బెదిరిస్తూ ఇస్తాను సారంగా వ్యవహరిస్తున్న తీరుపై సర్వత్ర విమర్శలు వెలువెత్తుతున్నాయి. కనీస అర్హత కూడా లేని ఆమెకు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో పెత్తనం కట్టబెట్టారని దీంతో ఆమె కిందిస్థాయి ఉద్యోగులను బెదిరిస్తూ, గతంలో వారి భర్త స్థానంలో ఆమె విధులు నిర్వహిస్తున్న నేపథ్యంలో ఆమెపై అనేక ఆరోపణలు చేస్తూ ఉన్నతాధికారిని ఆమెను కడప జోనల్ కార్యాలయానికి సరెండర్ చేస్తూ లిఖితపూర్వకంగా ఫిర్యాదు కూడా చేసిందని కానీ ప్రస్తుతం ఆమె కనుషన్నలలో ఈమె వ్యవహరిస్తున్న తీరుతో కిందిస్థాయి ఉద్యోగులను బెదిరించడమే లక్ష్యంగా ఇష్టానుసారంగా వ్యవహరిస్తోందని తీవ్రమైన విమర్శలు వెలువెత్తుతున్నాయి.

గతంలో ఉన్న అధికారి హెచ్చరించిన నేపథ్యంలో కనీసం ఆసుపత్రిలో ఆమె కనిపించకుండా మొత్తం వ్యవహారాన్ని ఫోన్ ద్వారా నడిపిస్తోంది. ఏకంగా మంగళవారం కిందిస్థాయి ఉద్యోగిని బెదిరించిన ఫోన్ కాల్ తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఉన్నతాధికారిని కనుసన్నలలోనే ఈ వ్యవహారం నడుస్తోందని దీనిపై సర్వత్రా విమర్శలు వెలువెత్తుతున్నాయి. ప్రస్తుతం ఆ ఉద్యోగి సతీమణి ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో చక్రం తిప్పుతూ కిందిస్థాయి ఉద్యోగులను వేధింపులకు గురిచేస్తున్న ఘటనలు పెద్ద ఎత్తున వినిపిస్తున్నాయి. ఇటీవల ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో అనధికారికంగా నిర్వహించిన ఓ సమావేశంలోనూ ఆమె కిందిస్థాయి ఉద్యోగులను తాను చెప్పినట్లు వినాలని లేకుంటే మిమ్మల్ని విధుల నుంచి తొలగిస్తానంటూ బెదిరించిందంటూ తీవ్రమైన విమర్శలు వస్తున్నాయి. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని ఉన్నతాధికారి కనీసం నోరు మెదపకుండా ఆసుపత్రిలో ఏమి జరుగుతుందో తెలియని దౌర్భాగ్యమైన పరిస్థితుల్లో సదరు ఉద్యోగి ఉన్నారని విమర్శిస్తున్నారు. పెత్తనం అంత ఆమె చేతికి కట్టబెట్టి ఈయన చోద్యం చూస్తున్నాడు అంటూ విమర్శిస్తున్నారు. దీంతో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో వ్యవహారం అగమ్య గోచరంగా మారే పరిస్థితి నెలకొంటుందని వాపోతున్నారు. జిల్లా కలెక్టర్ ఇటీవల బాధ్యతలు స్వీకరించిన అనంతరం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో జరుగుతున్న దౌర్భాగ్యమైన పరిస్థితులపై తగిన చర్యలు తీసుకోవాలని పెద్ద ఎత్తున డిమాండ్ చేస్తున్నారు.

### మద్యం తాగడానికి డబ్బు ఇవ్వలేదనే కోపంతో

## మేనమామ కొడుకుపై దాడి చేసిన మేనత్త కొడుకు

### వన్ టౌన్ సిఐ వెంకటేశ్వర్లు,మీడియాకు సమాచారం.

**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ :** బుక్కరాయ సముద్రం గ్రామానికి చెందిన కేశన్నపై స్వయాన అతని మేనత్త కొడుకైన సుబ్బారావు,నిన్నటి దినం స్థానిక పాతవూరులో కొడవలితో దాడి చేశాడు అని,ఎడమ చేతికి రక్తగాయం కావడంతో కేశన్న స్థానికంగా ఉన్న ఓ ప్రయివేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు అని వన్టౌన్ సిఐ వివరించారు. ప్రతీరోజు తాగడానికి డబ్బు డిమాండ్ చేయడం ఇవ్వకపోతే భౌతికంగా దాడి చేయడం సుబ్బారావుకు పరిపాటిగా మారినట్లు ప్రాథమిక విచారణలో వెల్లడి అయినట్లు సిఐ తెలియజేశారు. నిన్నటిదినంసాయంత్రం కూడా మద్యం కోసం డబ్బు డిమాండ్ చేశాడు అని ఇవ్వకపోవడంతో కొడవలితో దాడి చేశాడని... కేశన్న ఫిర్యాదుపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టామని ఒన్ టౌన్ సి.ఐ వెంకటేశ్వర్లు తెలిపారు. కేవలం ఇద్దరు సమీప బంధువుల మధ్య జరిగిన ఘటనేనని... కొందరు గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేశారని ప్రచారం చేయడంలో వాస్తవం లేదన్నారు.

## మహిషాసుర అలంకరణలో వాసవి మాత



**పామిడి, మేజర్ న్యూస్ :** పామిడి పట్టణంలోని ఆర్య వైశ్యుల ఆరాధ్య దేవత అయిన వాసవి కన్యాకాపరమేశ్వరిదేవి మంగళవారం మహిసుర మర్ధిని అలంకరణతో భక్తులకు దర్శనం ఇచ్చారు. అందులో మంగళవారం దుర్గాష్టమి కావడంతో ప్రతి ఏటా మాదిరి అమ్మవారిని దర్శించికునేందుకు భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. భక్తి గీతాలాపనతో ఆలయమంతటా మారుమ్రోగినది. భక్తులు కీర్తనలు శ్లోకాలు గీతాలు అమ్మవారి పద్యాలు ఆలపించారు. మధ్యాహ్నం, రాత్రి సురభి శ్రీనివాసలు భోజన వసతి కల్పించారు. వాసవి మాత మాతృ మండలి వచ్చిన భక్తులందరికీ తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు, భక్తులు, భజనబృందాలు, గాయకులు పాల్గొన్నారు.

## చిన్నారి మృతికి ఎవరిది బాధ్యత ?

### సేవా సుప్రీం ఏజెన్సీ సెక్యూరిటీ ఏజెన్సీ నిర్వాహకుల పర్యవేక్షణ లోపమేనా ?

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : జిల్లాలోని కొర్రపాడు అంబేద్కర్ గురుకుల పాఠశాలలో సెక్యూరిటీగార్డు కృష్ణవేణి కూతురు 17 నెలల పాప ప్రమాదవశాత్తు వేడి పాలలో పడి మృతి చెందడంతో తీవ్ర విషాదం చోటు చేసుకుంది. ఈ ఘటనకు ప్రధానంగా సంబంధిత సేవా సుప్రీం ఏజెన్సీ ప్రతినిధులు, సంబంధిత పాఠశాల ప్రిన్సిపల్ పర్యవేక్షణ లోపంతోనే జరిగినట్లు స్పష్టంగా తెలుసుకుంది. వందలాది మంది విద్యార్థులు చదువుతున్న పాఠశాలలో మహిళా సెక్యూరిటీ గార్డు తన పాపతో విధులకు హాజరౌతున్న... విషయం అసలు ఏజెన్సీ నిర్వాహకులకు..పాఠశాల ప్రిన్సిపల్‌కు తెలుసునా ? తెలిసినా ఎందుకు ప్రశ్నించలేదు. ఈ విషయం ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి ఎందుకు పరిష్కారం చూపలేదు. ఒక వేళ విధులకు హాజరైన మహిళా సెక్యూరిటీ గార్డును వంటగది వరకు ఎవరూ అనుమతి ఇచ్చారు... ఆ చిన్నారి వంటగదిలోని వేడి పాలలో పడేంత వరకు ఆ పాప తల్లి, అక్కడ సిబ్బంది ఏమి చేస్తున్నారని విమర్శలు వెలువెత్తుతున్నాయి. ఎవరి వైఫల్యం వల్ల చిన్నారి మృతి చెందింది.. ఎవరి బాధ్యత వహిస్తారనే విమర్శలు వస్తున్నాయి. గురుకుల పాఠశాలల సెక్యూరిటీగార్డులందరూ సేవా సుప్రీం ఏజెన్సీ కింద విధులు నిర్వహిస్తున్నారు. సదరు సేవా సుప్రీం ఏజెన్సీ కార్యాలయం విజయవాడలో ఉంది. జిల్లాస్థాయిలో రోజువారీగా ఏజెన్సీ ప్రతినిధులు పాఠశాలకు వెళు తున్నారా. పాఠశాలలో ఏం జరుగుతుందనే రోజువారిగా ఎప్పటికప్పుడు సెక్యూరిటీగార్డులను అప్రమత్తం చేయాల్సిన బాధ్యత రాష్ట్ర కార్యాలయ నిర్వాహకులపై ఉంది. ఇటీవల కాలంలో జిల్లా స్థాయిలో అంబేద్కర్ గురుకుల పాఠశాలలకు ఏజెన్సీ ప్రతినిధులు రోజువారిగా వెళ్లి పర్యవేక్షించడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. చిన్నారి మృతి సంఘటనపై డిసివో విచారణ నివేదిక మేరకు గురుకుల పాఠశాలల రాష్ట్ర సొసైటి ఉన్నతాధికారులు ఎవరిని బాధ్యులు చేస్తారు ? ఎవరిపై చర్యలు తీసుకుంటారో తెలియాల్సింది. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా రాష్ట్ర సొసైటి అధికారులు కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

## జెఎస్‌డబ్ల్యు సిల్వర్ నకిలీ ఉత్పత్తులు చేస్తే కఠిన చర్యలు..



అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి : నకిలీ జె ఎస్ డబ్ల్యూ సిల్వర్ ఉత్పత్తులు తయారు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జె ఎస్ డబ్ల్యూ స్టీల్ ప్రతినిధులు హెచ్చరించారు. రాయలసీమలోని అనంతపురం, కడప, కర్నూల్, చిత్తూరు జిల్లాలో ఎక్కడైనా నకిలీ విక్రయాలు జరిగితే జె ఎస్ డబ్ల్యూ స్టీల్ అనుబంధ సంస్థ జె ఎస్ డబ్ల్యూ స్టీల్ కోటెడ్ 24 గంటలు నిఘా నిర్వహించి పోలీస్ చర్యలు తీసుకుంటుందన్నారు. ఈ నిఘాలో సమాచారం వచ్చిన వెంటనే పోలీసులను సంప్రదించి, కడప లో జెఎస్‌డబ్ల్యు సిల్వర్ మార్కుతో చట్ట విరుద్ధంగా గుర్తించబడిన 18 షెటర్ భాగాలను ముద్రణ కోసం ఉపయోగించే సంబంధిత అచ్చును స్వాధీనం చేసుకోవడంతో పాటు ఐపిసి సెక్షన్ల నమోదు చేయడం జరిగిందన్నారు. అనంతలో కూడా ఈ నిఘా ఎల్లప్పుడూ ఉంటుందన్నారు.

## అనంతలో ఆ నలుగురు..!!

▸▸ మొదటి పేజీ తరువాయి

కంపెనీ బ్రాండెడ్ షోరూమ్లు అమ్మకాలు కొనసాగించలేక వీరికి తక్కువ ధరకు అమ్ముతూ వారి టార్గెట్ ను రీచ్ అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆపిల్ ఫోన్లు సాంసంగ్ ఫోన్లో కొత్తగా వచ్చిన ఫోన్లను అమ్మకాలను చేయకపోతే వారి షాపులకు బ్రాండ్ ఇమేజ్ తగ్గుతుందని తక్కువ ధరకే ఈ సెకండ్ హ్యాండ్ కేటుగాళ్లకు అమ్మాల్సి వస్తుందని, షాపు యజమానులు బోరున బాధపడుతున్న పరిస్థితి. వీరిని సముదాయించలేక సెకండ్ హ్యాండ్ ఫోన్ల, దెబ్బకు తాము టాక్స్ లు కట్టి కొత్త ఫోన్లను అమ్మలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఫైనాన్సులో ఫోన్లను తీసుకుని వాటిని వీరికి తక్కువ ధర కమ్మి అప్పుల పాలై యువత తెలిసి తెలియని కొత్త ఫోను మైకంలో పడి తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఎందుకు ఇలా యువతను ఆకర్షించే విధంగా తక్కువ ధరకు మొబైల్ ఫోన్ లని ఇన్‌స్టాగ్రామ్ వాట్సప్ స్టేటస్ లలో పెట్టి యువతను ఆకర్షించి మరి వ్యాపారాలు చేస్తున్నారు వీరికి పబ్లిసిటీ పెట్టబడే అవసరం లేదు ఫేస్బుక్ వాట్సప్ ఇన్స్టాగ్రామ్ వీటితోనే మూడు పువ్వులు ఆరు కాయలు లాగా మూడు సెల్ ఫోన్లో ఆరు సాంసంగ్ ఫోన్లు ఆపిల్ ఫోన్ ల నమ్ముతూ ధర్నార్జునే ధ్యేయంగా కోట్లకు పడగలెత్తుతున్నారు. జీరో టాక్స్ తో వీరు అమ్మకాలు కొనసాగిస్తున్నప్పటికీ అధికారులు మాత్రం వీరిని పట్టించుకోవడం లేదు ప్రతిరోజు ఈ సెకండ్ హ్యాండ్ ఫోన్లు అమ్మే షాపులలో ఒక్కొక్క షాపు వారు సుమారు 50 ఫోన్ లను అమ్ముతూ ఒక్కొక్క ఫోన్ పై ఐదువేల నుంచి పదివేల రూపాయలు లాభాన్ని ఆశిస్తూ లక్షల రూపాయల్ని వెనకేసుకుంటున్నారు అనంతపురం కమలాన గర్లో సెకండ్ హ్యాండ్ ఫోన్లకు రాష్ట్ర వ్యాప్తంగా గిరాకీ ఉందంటే దీన్నిబట్టి ఎంత మేరకు వ్యాపారాలు చేస్తున్నారో అర్థం చేసుకోవచ్చు ప్రొద్దుటూరు డోన్ బెంగళూరు నుంచి అనంతపురానికి వచ్చి సెకండ్ హ్యాండ్ ఫోన్లు కొని వ్యాపారాలు చేస్తున్నందంతో, వీరి,ఈ వ్యాపారాలు ఎలా కొనసాగుతున్నాయో అర్థం అవుతూ ఉంది. ప్రతిరోజు ఇలాంటి మోసాలు జరుగుతున్నప్పటికీ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు పోలీసులు ఉక్కు పాదం మోపి ఇలాంటి వాటిని కట్టడి చేస్తే తప్ప యువత వక్రమార్గంలో వెళ్లే పరిస్థితి ఉండదని చెబుతున్నారు. గతంలో పోలీసులు ఎక్కడైనా సెకండ్ హ్యాండ్ ఫోన్లు విక్రయిస్తే అన్ని ఆధారాలతో ఉన్నాయా లేదా అని స్పష్టంగా క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే అమ్మకాలు కొనసాగించాలని గట్టి,నిఘా ఏర్పాటు చేశారు ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. ప్రతిరోజు వందల సంఖ్యలో వీరి మొబైల్ ఫోన్లలో స్టేటస్లను పెడుతూ పెట్టిన ఫోన్లను మరుసటి రోజు పెట్టడం లేదంటే ఫోన్లు హాట్ కేకుల్లా ఎలా అమ్ముతున్నారో బహిర్గతం అవుతుంది.ఈ కేటుగాళ్ల వివరాలు షాపుల అడ్రస్‌లు మరో సంచికలో "నేటి దినపత్రిక సూర్య" అందిస్తుంది!!!

## దసరా ఉత్సవాలలో పాల్గొన్న యువనేత గుమ్మనూరు ఈశ్వర్



పామిడి, మేజర్ న్యూస్ : పామిడి బావసార క్షత్రియ సోదరుల ఆహ్వానం మేరకు గుంతకల్లు నియోజకవర్గం శాసనసభ్యులు గుమ్మనూర్ జయరాం తనయుడు యువనేత గుమ్మనూర్ ఈశ్వర్ పామిడి పట్టణం నందు దుర్గాష్టమి సందర్భంగా పట్టణంలో ప్రసిద్ధి గాంచిన అంబా భవాని దేవాలయం నందు దేవీ నవరాత్రి దసరా ఉత్సవాల ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. భావసార క్షత్రియ సోదరులు శాలువా కప్పి పూలమాలతో ఘనంగా సత్కరించారు. తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేవి నవరాత్రులు ఎనిమిదవ రోజు సందర్భంగా అమ్మవారు దుర్గాదేవి దర్శన రూపాన్ని దర్శించుకోవడం చాల సంతోషమని, ఈ అవకాశం నా భాగ్యంగా అదృష్టముగా భావిస్తున్నాను. ఎంతో భక్తి శ్రద్ధలతో దేవి నవరాత్రులు జరుపుకుంటున్న వారందరికీ ముందస్తుగా దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పామిడి పట్టణ మరియు మండల కూటమి నాయకులు, కార్యకర్తలు, భావసార క్షత్రియ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

### తమ ఉనికిని కాపాడుకునేందుకే ఆర్టిటిని అడ్డం పెట్టుకొని

## పబ్బం గడుపుతున్న వైసిపి నాయకులు

- ఎమ్మెల్యే సురేంద్రబాబు

**వాల్మీకి సర్కిల్ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే సురేంద్రబాబు**

**ప్రజలకు, వాహనదారులకు ఇబ్బంది కలగకుండా పనులు చేపట్టండి**

**ఎన్నికల హామీలు కచ్చితంగా నెరవేరుస్తాం - ఎమ్మెల్యే సురేంద్రబాబు**

**ఆర్టిటి సంస్థను కాపాడుకునే బాధ్యత మాది**



కళ్యాణదుర్గం, మేజర్ న్యూస్ : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వారి ఉనికిని కాపాడుకునేందుకు ఆర్టిటి సంస్థను అడ్డం పెట్టుకొని పబ్బం గడుపుతుందని ఎమ్మెల్యే సురేంద్రబాబు అన్నారు. పట్టణంలోని వాల్మీకి సర్కిల్ పనులను ఎమ్మెల్యే సురేంద్ర పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సురేంద్రబాబు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చే బాధ్యత కూటమి ప్రభుత్వం తీసుకున్నదని, అదేవిధంగా ఎన్నికల సమయంలో కళ్యాణదుర్గం నియోజకవర్గం అభివృద్ధికి నేను ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రతి హామీని నెరవేరుస్తానని ఎమ్మెల్యే సురేంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు. అంబేద్కర్ విగ్రహాన్ని కళాకారుల నిపుణులతో తయారు చేస్తున్నామని ఆయన అన్నారు. ఆర్ డి టి సంస్థను కాపాడుకునేందుకు కూటమి ప్రభుత్వ నాయకులు ప్రతి ఒక్కరూ శ్రమిస్తున్నారన్నారు. ఆర్డిటి సంస్థను కచ్చితంగా రెన్యువల్ చేయించే బాధ్యత నాది అని మంత్రి నారా లోకేష్ హామీ ఇచ్చారన్నారు. వాల్మీకి సర్కిల్ సొంత నిధులు 50 లక్షల రూపాయలతో సుందరీకరణ పనులను చేపట్టడంతో పాటు, పట్టణంలోని రోడ్డు డివైడర్లు, హైమాస్ విద్యుత్తు లైట్లను ఏర్పాటు చేశామన్నారు. పట్టణంలోని కొల్లాపురం ఆలయంలో వరకు డ్రైనేజ్, డివైడర్ పనులను ఎమ్మెల్యే పరిశీలించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి, పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ కేంద్ర హోం శాఖ మంత్రి నిషాతో కేంద్ర నాయకులతో మాట్లాడి, ఆర్డిటి సంస్థను యథావిధిగా కొనసాగిస్తామని, మంత్రి నారా లోకేష్ హామీ ఇచ్చారన్నారు. కళ్యాణదుర్గం అభివృద్ధి నా ముఖ్య ఉద్దేశమని, నన్ను ఎమ్మెల్యేగా గెలిపించిన నియోజకవర్గ ప్రజల రుణం తీర్చుకునే బాధ్యత నాపై ఉందన్నారు. వైయస్సార్ సిపి నాయకులు అభివృద్ధిని చూసి ఓర్వలేక ఆర్టిటి సంస్థను అడ్డం పెట్టుకొని ప్రజలను మబ్బుపెట్టే ప్రయత్నం చేస్తున్నారని ఎమ్మెల్యే సురేంద్రబాబు వైసీపీ నాయకుల పై మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వాల్మీకి డైరెక్టర్ వై పి రమేష్, మార్కెట్ యార్డ్ చైర్మన్ లక్ష్మీదేవి, వైస్ చైర్మన్ కోనంకి రాజశేఖర్, పట్టణ కన్వీనర్ చర్మాస్ వలి, రూరల్ కన్వీనర్ వెంకటేష్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ దుర్గాదేవి అలంకారంలో తగ్గుపర్తమ్మ



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని తగ్గుపర్తి గ్రామంలో వెలసిన తగ్గుపర్తమ్మ శ్రీ దుర్గాదేవి అలంకారంలో దర్శనమిచ్చారు. దేవి శరన్నవ రాత్రి ఉత్సవాల్లో భాగంగా తగ్గుపర్తమ్మ అమ్మవారికి మంగళవారం తెల్లవారుజాము నుంచి అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారిని అందంగా అలంకరించి శ్రీ దుర్గాదేవి రూపంలో కొలువు తీర్చారు. అనంతరం సాయంత్రం అమ్మవారి దేవాలయం ముందర మహిళా భక్తులు అమ్మ వారి కీర్తనలు, శ్లోకాలు చదివి వినిపించారు. పూజా కార్యక్రమాలకు వచ్చిన భక్తులు, అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

## ఎమ్మెల్యేను కలిసిన సీఐ హరినాథ్



కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ : పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన హరినాథ్ మంగళ వారం ఎమ్మెల్యే స్వగృహంలో మర్యాదపూర్వ కంగా కలిసి సిఐ హరినాథ్, సీఐకు ఎమ్మె ల్యే సురేంద్రబాబు అభినం దనలు తెలిపారు. ప్రజలు సమస్యల పరిష్కారంలో చురుకుగా వ్యవహరించాలని కల్పించారు. పట్టణంలో శాంతి భద్రతలు కాపాడాలని తెలియజేశారు. కచ్చితంగా పట్టణంలో ఎలాంటి శాంతి భద్రతల కు భంగం కలగకుండా పనిచేస్తానని సర్కిల్ ఇన్స్పెక్టర్ హరినాథ్ హామీ ఇచ్చారు.

## తాడిపత్రి మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు గా జూటూరు షహరాబాను నియామకం




యాడికి, మేజర్ న్యూస్ : యాడికి మండల కేంద్రానికి చెందిన సామాజికవేత్త, స్టాంప్ రైటర్ జూటూరు రజాక్ సతీమణి షహరాబాను తాడిపత్రి మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు గా నియామకం జరిగింది. తాడిపత్రి ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం మార్కెట్ అధికారులు జూటూరు షహరాబానుకు నియామక ఉత్తర్వులు జారీ చేశారు. దీనితో దసరా పండుగను పురస్కరించుకొని జూటూరు రజాక్ సతీమణి షహరాబానుకు తాడపత్రి మార్కెట్ యార్డు డైరెక్టర్ గా నియామకం కావడంతో యాడికి మండల ప్రజలు, ముస్లిం సోదరులు ఆయన అభిమానులు హర్షం వ్యక్తం చేస్తూ రజాక్ షహరాబానుకు దసరా శుభాకాంక్షలు తెలియజేశారు.

## బెలుగుప్పలో శ్రీ దుర్గాదేవి అలంకరణలో అమ్మవారు



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : బెలుగుప్ప గ్రామంలోని వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో, శ్రీ మంజునాథ స్వామి ఆలయంలో, ఊరి మారెమ్మ ఆలయంలో, శ్రీ కొల్హాపూరి ఆలయంలో, బెలుగుప్ప తాండలోని దుర్గాదేవి ఆలయంలో అమ్మవారు శ్రీ దుర్గాదేవి అలంకరణలో పూజలు అందుకున్నారు. శరన్నవరాత్రులలో భాగంగా మంగళవారం అమ్మవా రికి ఉదయం నుంచి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి హోమాలు అనంతరం అమ్మవారికి శ్రీ దుర్గాదేవి దేవి అలంకరణతో భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. అమ్మవారిని అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. శ్రీ మంజునాథ స్వామి, వాసవి దేవాలయంలో దుర్గాదేవికి మహిళా భక్తులు ప్రత్యేక పూజలు, పారాయణం చదివి వినిపించారు. విజయదశమి వరకు అమ్మవారికి రోజు ఒక్క అలంకరణ తో దుర్గామాత పూజలు అందుకుంటారని, పూజా కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారికి మొక్కులు తీర్చుకోవాలని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందించడం జరిగింది.

## ధైర్యలక్ష్మి అలంకారంలో కొలువు దీరిన ఉద్భవలక్ష్మి అమ్మవారు



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** పెన్నహోబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం దిగువన వెలసిన ఉద్భవలక్ష్మి అమ్మవారి ఆలయంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా, శోభాయమానంగా జరుగుతున్నాయి. ఆశ్వీయుజ శుద్ధ అష్టమి మంగళవారం ఉద్భవలక్ష్మి అమ్మవారు ధైర్యలక్ష్మి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. దేవాలయ కార్య నిర్వహణ అధికారి తిరుమలరెడ్డి ఆదేశాల మేరకు, ఆలయ ప్రధాన అర్చకులు ద్వారకానాథ్ చార్యుల పర్యవేక్షణలో అర్చకులు మయూరం బాలాజీ చార్యులు అమ్మవారి మూలమూర్తికి పంచామృతాభిషేకం నిర్వహించారు. అనంతరం అమ్మవారికి పట్టు వస్త్రాలు, సుగంధ పరిమళాలతో అందంగా అలంకరించి ధైర్యలక్ష్మి రూపంలో కొలువు దీర్చారు. తదుపరి అమ్మవారికి విశేష అర్చనలు, విశిష్ట పూజలు జరిపారు. తదనంతరం భక్తులకు అమ్మవారి దర్శన భాగ్యం కల్పించారు. విజయదశమి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని అమ్మవారి దర్శనార్థం ఆలయానికి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ధైర్యలక్ష్మి అలంకారంలో కొలువైన ఉద్భవలక్ష్మి అమ్మవారిని దర్శించుకున్న భక్తులు తమ మొక్కులు చెల్లించి అమ్మ ఆశీర్వచనం తీసుకున్నారు. ఆలయ అర్చకులు భక్తులకు అమ్మ వారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఉత్సవాల సందర్భంగా దేవాలయ కార్య నిర్వాహణాధికారి తిరుమలరెడ్డి పర్యవేక్షణలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని రకాల ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో అర్చకులు గుండురావు,సాయిశ్రీనివాస్, ఆలయ సిబ్బంది, పెద్దఎత్తునభక్తులు పాల్గొన్నారు.

## అపరిశుభ్రతకు నిలయం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి

**కార్యాలయానికి దగ్గరలో మలమూత్ర విసర్జన**

**చోద్యం చూస్తున్న ఉన్నతాధికారులు**

**స్వచ్ఛభారత్ అంటూ ఫోటోలకు ఫోజులు**



**అనంతపురం, మేజర్ న్యూస్ :** నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఉన్న కార్యాలయానికి అత్యంత సమీపంలో ఏకంగా మలమూత్ర విసర్జన చేసిన పట్టించుకునే నాథులు కరువయ్యారు. ఏకంగా ప్రధాన కార్యాలయానికి సమీపంలో ఉన్న ర్యాంపులో మరుగుదొడ్డిని తలపిస్తూ చేసిన వ్యవహారం మంగళవారం ఉదయం బయటపడింది. కనీసం అధికారులు నిద్రావస్థలో ఉన్నారా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. స్వచ్ఛభారత్ పేరుతో ఫోటోలకు నిలబడి పోజులు అందిస్తున్న సదరు ఉన్నతాధికారులు తమ ఏసీ గదుల నుంచి ఆసుపత్రి ప్రాంగణంలో పర్యటిస్తే వారికి సమస్యలు తెలుస్తాయని కేవలం ఏసీ గదులలో నిద్రావస్థలో ఉన్న అధికార యంత్రాంగం మొద్దు నిద్రను వీడండి మహాప్రభ అంటూ వారిపై తీవ్ర విమర్శలు చేస్తున్నారు. నిత్యం ఆసుపత్రి ప్రాంగణంలో విధులు నిర్వహించాల్సిన అధికార యంత్రాంగం ఆసుపత్రి విధులను గాలికి వదిలేసి ప్రైవేటు కార్యక్రమాలలో తమ కాలాన్ని గడిపేస్తున్నారంటూ విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా తమ తీరును మార్చుకోండి అంటూ అనేకమంది వారికి సలహాలు అందిస్తున్నారు.

## దుర్గాదేవిగా దర్శనమిచ్చిన జగదాంబ మాత



**గుత్తి, మేజర్ న్యూస్ :** దుర్గాదేవిగా జగధాంబ మాత మంగళవారం దర్శనమిచ్చారు. మండలంలోని చెర్లోపల్లి గ్రామ సమీపంలో గల సేవాఘడ్ నందు మాత జగదాంబ అలయంలో శరవన్న రాత్రుల్లో భాగంగా తొమ్మిదోవ రోజు ట్రస్టు ప్రసిడెంట్ జగన్నాధరావు, వర్కింగ్ ప్రసిడెంట్ రవీంద్ర నాయక్, ఉపాధ్యాక్షులు కేశవనాయక్ ఆధ్వర్యంలో అలయ ప్రధాన అర్చకులు మారుతి ప్రసాద్, పలుకూరి శ్రీవారిసాయి, పురుషోత్తమాచార్యులు ఉదయం సుప్రభాతం, మహాగణపతి పూజ, నవ కళాశాల పంచామృత సుగంధద్రవేములతో అమ్మవారికి ప్రత్యేక అభిషేకం, అలంకారం, మహాగణపతి హోమం, శ్రీ సూక్త దుర్గాసూక్త, మన్య సూక్త హోమములు తదుపరి అర్చన వేద విన్నపం మహా నివేదన మహా మంగళహారతితో ప్రత్యేక పూజలు చేశారు. అన్న ప్రసాదం అందజేశారు. చాలామంది భక్తులు పెద్ద ప్రాంతాల నుంచి విచ్చేసి అమ్మవారి పూజలో పాల్గోన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు తదితరులు హాజరైయ్యారు.




# వేతన వెతలు.. పండగ పూట పస్తులే!

- 3 వేల మంది ఉద్యోగులకు అందని జీతాలు..
- జేఏసీ ఆధ్వర్యంలో రాష్ట్ర ఫైనాన్స్ అధికారికి విన్నవించినా ఫలితం శూన్యం...
- సమగ్ర శిక్ష ఉద్యోగుల పరిస్థితి దయనీయం

**కూటమి ప్రభుత్వంలో వేతన వెతలు పండగపూట పస్తులు ఉండేలా చేస్తున్నాయి. అనంతపురం సమగ్ర శిక్ష పరిధిలో వివిధ విభాగాల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఇతర ఉద్యోగులు దాదాపు 3000 మందికి రెండు నెలలుగా జీతాలు అందక పడరాని పాట్లు పడుతున్నారు. రాష్ట్ర ఫైనాన్స్ అధికారికి గత మూడు రోజుల క్రితం జేఏసీ ఆధ్వర్యంలో రెండు నెలల వేతన బడ్జెట్ విడుదల చేయాలని విన్నవించిన ఫలితం శూన్యం కావడంతో ఉద్యోగుల వెతలు మరింత తీవ్రమయ్యాయి.**

**అనంతపురం విద్య మేజర్ న్యూస్**



సమగ్ర శిక్ష ఉద్యోగుల ఉమ్మడి జిల్లా జేఏసీ చైర్మన్ విజయ్

**ప్రభుత్వాలు మారినా కాంట్రాక్ట్ ,ఔట్సోర్సింగ్ ఉద్యోగుల పరిస్థితి మారలేదు.. సమగ్ర శిక్ష ఉద్యోగుల ఉమ్మడి జిల్లా జేఏసీ చైర్మన్ విజయ్..**

జీతాల కొరకు రాష్ట్ర ఉన్నతాధికారులను, రాష్ట్ర ఫైనాన్స్ కంట్రోలర్ ను కలిశాము. పండుగ లోపు రెండు నెలల జీతాలు చెల్లిస్తామని హామీ ఇచ్చారు. కానీ పండగ పూట మహిళా ఉద్యోగులను పస్తులు పెట్టారు. మహిళా ఉద్యోగులను బాధ పెట్టడం మంచిది కాదు.విద్యాశాఖ మంత్రి తక్షణమే జోక్యం చేసుకొని రెండు నెలల బకాయి వేతనాల బడ్జెట్ విడుదల చేయాలి. లేదంటే ఉద్యోగులంతా కలిసి రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనకు దిగుతాం.

ఉమ్మడి అనంతపురం జిల్లా వ్యాప్తంగా సమగ్ర శిక్షలో వివిధ విభాగాల్లో పని చేస్తున్న డేటా ఎంట్రీ ఆపరేటర్స్ , ఎం ఐ ఎస్ కోఆర్డినేటర్స్, మెసెంజర్, మండల్ లెవెల్ అకౌంటెంట్, సిఆర్పిలు, పార్ట్ టైం ఇన్స్ట్రక్టర్లు, ఐఈఆర్పిలు, ఫిజియోథెరపిస్టులు, సైట్ ఇంజనీర్లు, ఆయాలు, డిపిఓ సిబ్బంది, కేజీబీవీ టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది,ఇలా దాదాపు 3 వేల మందికి పైగా ఉమ్మడి జిల్లాల్లో కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్, పార్ట్ టైం పేరుతో అనేక సంవత్సరాలుగా విద్యాశాఖలో కీలకంగా తక్కువ వేతనాలతో పనిచేస్తున్నారు. వీరందరూ కూడా ప్రతి నెల జీతం వస్తే గాని కుటుంబ పోషణ జరగడం చాలా కష్టం. అలాంటిది రెండు నెలలుగా జీతాలు లేవు. ఇంటి బాడుగ, పిల్లల స్కూల్ ఫీజులు కట్టలేక కనీసం ఇంటి నిత్యవసరాలు కూడా కొనలేని



విజయవాడ రాష్ట్ర ఫైనాన్స్ అధికారికి మూడు రోజుల క్రితం బడ్జెట్ విడుదల చేయాలని వినతి పత్రం అందజేస్తున్న జేఏసీ నాయకులు

పరిస్థితి ఉంది. ఇక పిల్లలకు అనారోగ్య పరిస్థితులు వస్తే కనీసం హాస్పిటల్ కు కూడా వెళ్లలేని పరిస్థితి. కనీసం ప్రభుత్వం ఇచ్చే సంక్షేమ పథకాలు కూడా అందక కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కుటుంబాల పరిస్థితి చాలా దారుణంగా ఉంది. అందరికీ అతి ముఖ్యమైన పండగ విజయదశమి కన్నా జీతాలు వస్తాయని చాలా ఆశగా ఎదురు చూశారు. ఆ ఆశ కూడా నిరాశ అయింది. ముఖ్యంగా మహిళా ఉద్యోగులు పండగ రోజు కూడా మా కుటుంబాలు పస్తులేనానని కూటమి ప్రభు త్వం మహిళా ఉద్యోగులకు ఇచ్చే గౌరవం ఇదేనా అని బాధపడుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం జోక్యం చేసుకొని తక్షణమే బడ్జెట్ విడుదల చేయాలని కోరుతున్నారు.




# ఈ సచివాలయం భలే కాస్ట్లీ గురు...

**డీసీఎంఎస్ రోడ్డు శేట్ గుప్పెట్లో టౌన్ ప్లానింగ్ గుట్టు...**

**అనుమతి లేకపోయినా సెల్లార్ ఏర్పాటు...**

**లక్షలు చేతులు మారిన వైనం..**

**అనంతపురం కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** అనంతపురం నగరపాలక సంస్థ పరిధిలోని ఆ సచివాలయం భలే కాస్ట్లీ గురు అంటూ నగరపాలక సంస్థలోనే చర్చించుకుంటున్నారు. 23వ వార్డ్ సచివాలయం పరిధి మొత్తం కమర్షియల్ ఏరియా కావడంతో ఇక్కడ జరిగే ప్రతి కట్టడం వయా సచివాలయం ఉద్యోగుల ద్వారా నగరపాలక సంస్థ టౌన్ ప్లానింగ్ అధికారులకు కాసుల వర్షం కురిపిస్తోంది. ఇందులో అనేక వ్యవహారాలు ఇప్పటికే లోగుట్టుగా జరిగిపోయినప్పటికీ... ప్రస్తుతం డీసీఎంఎస్ రోడ్డు లోని ఓ శేట్ నిర్మిస్తున్న బహుళ అంతస్తుల భవంతి ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది. ఈ భవంతి నిర్మాణంలో సెల్లార్ కు అనుమతి లేకపోయినప్పటికీ లోపాయి కారికంగా నిర్మాణాలు చేపట్టారు. పసిగట్టిన టౌన్ ప్లానింగ్ అధికారులు సచివాలయ ఉద్యోగుల ద్వారా బేరాన్ని తెగొట్టినట్టు బహిరంగ సత్యాలు బాహాటంగానే వినిపిస్తున్నాయి. తమపై మరక పడకుండా నోటీసులకు మాత్రమే అధికారులు పరిమితం కావడం వారి అనుభవానికి అద్దం పడుతోంది.

**డిసిఎంఎస్ రోడ్డు శేట్ గుప్పెట్లో టౌన్ ప్లానింగ్ గుట్టు..**

డీసీఎంఎస్ రోడ్డు శేట్ గుప్పెట్లో టౌన్ ప్లానింగ్ గుట్టు దాగి ఉంది. 23వ సచివాలయం ఉద్యోగులను బూచిగా చూపి టౌన్ ప్లానింగ్ అధికారులు దండుకున్న వ్యవహారం అంతా ఆ శేట్ నోటి లెక్కల్లో స్పష్టమవుతోంది. మీ భవంతికి సెల్లార్ అనుమతులు లేవు కదా అని ప్రశ్నించగా ఎవరెవరికి ఎంతెంత ఇచ్చింది ధారాళంగా చెప్పిన ఆధారాలతో పాఠకులకు వివరిస్తాం.

## అర్బన్ బ్యాంక్ ఆధ్వర్యంలో దసరా వేడుకలు

**పాల్గొన్న శాసనసభ్యులు దగ్గుపాటి ప్రసాద్**




**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి :** అనంతపురం నగరంలోని అర్బన్ బ్యాంక్ చైర్మెన్ జె ఎల్ మురళీధర్ నేతృత్వంలో నిర్వహించిన దసరా ఉత్సవాలలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పాల్గొన్నారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కి అర్బన్ బ్యాంక్ చైర్మెన్ జె ఎల్ మురళీధర్, పాలకమండలి సభ్యులు సాదరంగా ఆహ్వానం పలికారు. దుర్గామాత అలంకరణలో దర్శనమిచ్చిన అమ్మవారిని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ దర్శించుకున్నారు. వేద పండితులు ఎమ్మెల్యేను ఆశీర్వదించారు. అర్బన్ బ్యాంక్ చైర్మెన్ జె ఎల్ మురళీధర్ మరియు పాలకవర్గం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలలో పాల్గొనడం తనకు ఎంత ఆనందం ఇచ్చిందని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించారు. చిన్నారుల నృత్యాలు అలరించాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అర్బన్ బ్యాంక్ పాలకవర్గం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ని ఘనంగా సత్కరించారు.





# చేనేతలు, రైతుల సమస్యలపై కలెక్టర్‌తో చర్చించిన శ్రీరామ్..

**పుట్టపర్తి. మేజర్ న్యూస్:** ధర్మవరం నియోజకవర్గంలో నెలకొన్న పలు సమస్యలను తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ దృష్టికి తీసుకెళ్లారు. మంగళవారం జిల్లా కలెక్టర్, ఎస్పీ లతో పరిటాల శ్రీరామ్ మర్యాదపూర్వకంగా భేటి అయ్యారు. కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ శ్యాంప్రసాద్ కు పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ధర్మవరం నియోజకవర్గ సమస్యల గురించి చర్చించారు. చేనేతలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, ఇటీవల వర్షాలకు నష్టపోయిన చేనేత కార్మికులకు పరిహారం, మహిళలకు ఉపాధి కల్పించే అంశాల గురించి చర్చించారు. రైతు సమస్యలు, హంద్రీనీవా ద్వారా చెరువులకు నీరందించే వాటి గురించి చర్చించారు.

అన్ని అంశాల మీద కలెక్టర్ సానుకూలంగా స్పందించి త్వరలోనే అన్ని అంశాలను క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలిస్తానని, నియోజకవర్గ అభివృద్ధికి మా వైపు నుంచి సహకారం ఉంటుందని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. అనంతరం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ సతీష్ కుమార్ ను కలిశారు. నియోజకవర్గంలో నెలకొన్న శాంతి భద్రతల గురించి చర్చించారు. ధర్మవరంలో ఒకప్పటి పరిస్థితులు, ఇప్పటి పరిస్థితుల గురించి ఎస్పీ దృష్టికి తీసుకెళ్లారు. ధర్మవరం ప్రాంతం ప్రశాంతంగా ఉండాలన్నదే తమ లక్ష్యమని, ఇందుకు తమ వైపు నుంచి పూర్తి సహకారం ఉంటుందని శ్రీరామ్ తెలిపారు.

# ఘనంగా దుర్గాష్టమి వేడుకలు



**హిందూపురం మేజర్ న్యూస్:** శరన్నవ రాత్రి ఉత్సవాల్లో భాగంగా హిందూ పురం పట్టణంలో వెలసిన అమ్మవారి దేవాల యాల్లో మంగళవారం దుర్గాష్టమి వేడు కలు ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా జల దుర్గాదేవి దేవాల యం, ఎల్ల మ్మ దేవాలయం, రేణుక ఎల్లమ్మ దేవాల యం, చౌడేశ్వరి దేవాల యం, కన్యకా పరమేశ్వరి దేవాలయం, గాయత్రి దేవాల యం తదితర అమ్మవారి దేవాలయాల్లో శరన్నవరాత్రి పూజలు వైభవంగా జరుగు తున్నాయి. మంగళవారం దుర్గాష్టమి సందర్భంగా ఆశేష జన సందోహం నడమ వేదమంత్రాలతో మూలివిరాట్ అమ్మవారి విగ్రహాలకు అభిషేకాలు అర్చనలు ప్రత్యేక పూజలు నిర్వహించారు, దుర్గాష్టమి సందర్భంగా మూల విరాట్ విగ్రహాలు ఉగ్రరూపము లో కొలవై ఉండేవిధంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు భక్తాదులు పాల్గొని అమ్మవార్లకు పూజలు గావించి తమ భక్తిని చాటుకున్నారు. ఆలయ కమిటీల ఆధ్వర్యంలో భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

# జాతీయ స్థాయి పెంకాక్ సిలాట్ విజేతలుగా శ్రీ సత్యసాయి చిన్నారులు



**హిందూపురం అర్బన్ మేజర్ న్యూస్ :** కర్ణాటక రాష్ట్రం కొప్పల్ పట్టణంలో జరిగిన 13 వ జాతీయ స్థాయి సింగ , మకాన్, ప్రీ టీన్ , ప్రీ జూనియర్, జూనియర్ పెంకాక్ సిలాట్ పోటీ ల్లో వివిధ రాష్ట్రాలకు చెందిన యువతీ, యువకులు గొప్ప విజయాలు సాధించారు, శ్రీ సత్యసాయి జిల్లా నుండి పాల్గొన్న క్రీడాకారులు జాతీయ విజేతల వివరాలు ప్రీ టీన్ విభాగంలో బంగారు పథకాన్ని సాధించిన ఎం తనీశ్వర్ రెడ్డి, జూనియర్ ట్యాండింగ్ విభాగంలో సిల్వర్ మెడల్ సాధించిన ఎం మదిహ భాను, సింగ ట్యాండింగ్ క్యాటగిరిలో అఫీఫా కౌసర్ బ్రాంచ్ మెడల్ సాధించింది, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్రీడాకారులు అత్యుత్తమ ప్రతిభను ప్రదర్శించారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ విద్యార్థులను ఆంధ్రప్రదేశ్ పెంకాక్ సిలాట్ సీఈవో డాక్టర్ పూరిమిట్ల మనోజ్ సాయి, సెక్రటరీ భరద్వాజ్ రెడ్డి, ట్రెజరర్ జనార్దన్ రెడ్డి, పి రఫీక్ అహ్మద్,కోచ్ లు రియాజ్ భాషా, ఎన్ ఆర్ ప్రవీణ్ కుమార్ లు అభినందించారు.

# సింగల్ విండో అధ్యక్షుడు కేశన్నపై కొడవలితో దాడి



**బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ :** బుక్కరాయ సముద్రం సింగల్ విండో అధ్యక్షుడు సాకలకేశన్నపై వేట కొడవలితో దాడి జరిగిన సంఘటన జిల్లా కేంద్రంలోని నీలం టాకీస్ వద్ద జరిగింది. సొంత మేనల్లుడే కొడవలితో దాడి చేశాడు. బుక్కరాయ సదరం సిఐ పుల్లయ్య తెలిపిన వివరాల మేరకు నీలం టాకీస్ వద్ద ఉన్న రియల్ ఎస్టేట్ కేసన్న ఆఫీస్ వద్ద మంగళవారం సాయంత్రం దాడి జరిగిందని పాత కక్షల కారణంగా జరిగిందా, రియల్ ఎస్టేట్ వ్యాపారంలో సంబంధించి జరిగిందా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు. అయితే సింగిల్ విండో అధ్యక్షుడు కేశన్నకు తలకు చేతికి గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నట్లు ఆయన తెలిపారు.

# శ్రీ దుర్గాదేవి అవతారం లో కొత్త బావి గంగమ్మ అమ్మవారు



**నల్లమాడ, మేజర్ న్యూస్ :** దసరా దేవి నవరాత్రులు ఉత్సవాలలో భాగంగా నల్ల మాడలో కొత్త బావి గంగమ్మ అమ్మవారు 9వ రోజు దుర్గ దేవి అవతారంలో మంగళవారం దర్శనమిచ్చారు. నల్లమాడ గ్రామానికి చెందిన అరటికాయల సురేష్, రోజా మణి, వెంగళమ్మ చెరువు గ్రామాలకు నీళ్ల నాగమ్మ బాబు కుటుంబాలు చెందిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించి అమ్మ వారికి కాయ కర్పూరం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు పొరకల నాగరాజు పూజలు నిర్వహించిన వారి కుటుంబ సభ్యులకు అమ్మవారి కృపా కటాక్షములు ఎల్లవేళలా ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు.

# గాంధీ జయంతి సందర్భంగా గుంతల రోడ్లకు మట్టి వేసిన ఏటీఎస్ సెంటర్ సిబ్బంది



**బుక్కపట్నం మేజర్ న్యూస్ :** బుక్కపట్నం మండల కేంద్రంలోని మంగళవారం ఏటిఎస్ సెంటర్ ఆధ్వర్యంలో బుక్కపట్నం ప్రధాన రహదారి లో నిత్యం రోడ్లపై గుంతలు ఏర్పడి వాహనదారులకు ఇబ్బందికరంగా మారడంతో ఏటీఎస్ సిబ్బంది జానకంపల్లి సర్కిల్ నుండి నల్లనమ్మ గుడి, ఎంపీడీవో కార్యాలయానికి సమీపంలో రోడ్ లో గుంతలు ఏర్పడడంతో గాంధీ జయంతి సందర్భంగా ఏటీఎస్ సిబ్బంది స్వచ్ఛభారత్ లో భాగంగా రోడ్డుపై గుంతలు ఉన్నచోట మట్టి వేసి గుంతలు పూడ్చారు అనంతరం నిర్వాహకులు మాట్లాడుతూ గాంధీ జయంతి సందర్భంగా రోడ్లు పై ఉన్న గుంతలకు మట్టి వేయడం జరిగిందని రాబోవు కాలంలో మరిన్ని సేవా కార్యక్రమాలకు ముందు ఉంటామని తెలియజేశారు.

# దుర్గామాత అవతారం లో శ్రీ చౌడేశ్వరి అమ్మవారు

## ప్రత్యేక పూజలు చేయించిన ఆలయ ధర్మకర్త డీసీ ఈశ్వరయ్య



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** దసరా శరన్నవరాత్రులు పురస్కరించుకొని ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. పలు ఆలయ ధర్మకర్తలు, ఇందులో భాగంగా శ్రీ సత్య సాయి జిల్లా సోమందేపల్లి మండల కేంద్రంలోని చౌడేశ్వరి దేవాలయంలో మంగళవారం అమ్మవారిని దుర్గాదేవిగా అలంకరించారు. ఆలయ ధర్మకర్త, మాజీ సర్పంచ్ డిసి ఈశ్వరయ్య దంపతుల ఆధ్వర్యంలో నవరాత్రుల శోభ కొనసాగుతోంది. ఇందులో భాగంగా 9వ రోజు శ్రీ చౌడేశ్వరి అమ్మవారిని దుర్గాదేవిగా అలంకరింప జేశారు. డిసి ఈశ్వరయ్య దంపతులు, దుర్గాదేవి అలంకరణలో ఉన్న అమ్మవారిని భక్తులు దర్శించుకుని, అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

# దుర్గాదేవి అవతా రంలో అమ్మవారు

**నల్లచెరువు, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని శ్రీ కన్యకా పరమేశ్వరి వాసవి మాత ఆల యంలో దసరా నవరాత్రుల మహోత్సవం నవరాత్రుల మహోత్సవాల్లో భాగంగా మంగళవారం దుర్గాదేవి అవతారంలో ప్రత్యేక అలంకరణలో అమ్మవారు దర్శనం ఇచ్చారు. మండల కేంద్రానికి చెందిన శ్రీ పేరకం సుకుమార్, రేఖాలక్ష్మి వారి సంతానం బిందు, చైతుల ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తాదులకు తీర్థ ప్రసాదాలు అందించారు. ఆర్యవైశ్య కుటుంబ సభ్యులు పలువురు పాల్గొన్నారు.

# డిమాండ్ల సాధనకు ధర్నాలో ముదిగుబ్బ పీహెచ్ సి వైద్యులు.



**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యుల సంఘం పిలుపుమేరకు మంగ ళవారం పుట్టపర్తి లోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం ఎదుట నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో స్థానిక పీహెచ్ సి వైద్యులు పాల్గొన్నట్లు తెలిపారు. పి హెచ్ సి వైద్యుల ప్రధాన డిమాండ్లు అయినా పీజీ ఇన్ సర్వీస్ కోట పునర్దించడం, సకాలం లో ప్రమోషన్లు, చంద్ర న్న సంచార చికిత్సల సేవలకు గాను అదనం గా 5000 రూపాయల ప్రోత్సాహం ప్రకటిం చడం, గిరిజన ప్రాంతా లలో విధులు నిర్వహి స్తున్న వైద్యులకు అలవెన్స్ మంజూరు, 2020 లో చేరిన వైద్యులకు ఇంక్రి మెంట్లు డిమాండ్ ల సాధన కోసం రాష్ట్ర సంఘం పిలుపు మేరకు ధర్నా కార్య క్రమంలో పాల్గొన్నట్లు డాక్టర్ రాజేంద్ర, డాక్టర్ శ్వేతా తెలిపారు. స్థానిక పిహెచ్సిలో వైద్య సాయం కోసం వచ్చి రోగులు ఇబ్బందులు పడకుండా ప్రభుత్వం తాత్కాలిక విధానంలో కదిరి పట్టణాలు చెందిన వైద్యులను ఏర్పాటు చేయడం జరిగింది. తాత్కాలిక వైద్యులు రోగులకు వైద్య సేవలు అందించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి



**తనకల్లు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని చీకిటిమానిపల్లి వద్ద మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు దుర్మరణం చెందాడు. సింగిరివాండపల్లి గ్రామానికి చెందిన శ్రీనివాసులు (30) ములకలచెరువు నుండి స్వగ్రామానికి ద్విచక్రవాహనంపై వస్తుండగా చీకటి మానిపల్లిలో ఎదురుగా వస్తున్న టమోటా లోడ్ తో వస్తున్న బులోరో ఢీ కొనడంతో తీవ్ర గాయాల అక్కడి కక్కడే మృతి చెంది నట్లు బంధువులు తెలిపారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని తనక ల్లు ప్రభుత్వ ఆసు పత్రికి తరలించారు. ప్రమాదంపై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ గోపి తెలిపారు.

# సూపర్ జీఎస్టీ- సూపర్ సేవింగ్స్ పై వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నేడు అవగాహన ర్యాలీ

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** ప్రజలకు జీఎస్టీ పై ఆవాహన కల్పించేందుకు ప్రభుత్వ ఆదేశాల మేరకు సూపర్ జియస్టి – సూపర్ సేవింగ్స్ కార్యక్రమం పై జిల్లా వ్యవసాయ, అనుబంధ శాఖల ఆధ్వర్యంలో నేడు నగరంలోని ఉదయం 11 గంటలకు ఆర్ట్స్ కళాశాల మైదానం నుండి సప్తగిరి సర్కిల్ వరకు ట్రాక్టర్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు జిల్లా వ్యవసాయ అధికారిని యూ. ఉమామహేశ్వరమ్మ మంగళవారం ఒక ప్రకటనలో తెలియజేశారు.

# రైతులకు కేంద్ర పథకం వరం..

## చింతా శరత్ కుమార్ రెడ్డి



**తనకల్లు, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ కూడలిలో బిజెపి మండల కన్వీనర్ బాబు రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ప్రధానమంత్రి ధన ధాన్య కృషి యోజన కింద దేశవ్యాప్తంగా 100 జిల్లాల్లో భాగంగా శ్రీ సత్య సాయి జిల్లా ఎంపికైన సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ చిత్రప టాలకు మంగళవారం పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కిసాన్ మోర్చా ఆర్గానిక్ సెల్ రాష్ట్ర కన్వీనర్ చింతా శరత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ సుమా రు 24 వేల కోట్లు నిధులతో 1 లక్ష 70 వేల మంది రైతులకు లాభం చేకూరుతుందని ముఖ్యంగా రైతుల ఆదాయం రెట్టింపు లక్ష్యంతో ఈ పథకం తీసుకొచ్చారని, మహిళా రైతు లు, యువ రైతులు ప్రత్యేక లాభదారులవుతారన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు బాబు రెడ్డి, సురేంద్ర, సురేష్ గోపి, నరేష్ కుమార్, సోము రాయల్ , రమేష్ నాయక్, శ్రీనివాసులు నాయక్, భార్గవ, వెంకటాచలపతి తదితరులు పాల్గొన్నారు.

# ధర్మవరం మునిసిపల్ కార్మికులకు ఉచిత వైద్య పరీక్షలు

**- సంస్కృతి సేవా సమితి వైదేహి హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహణ కార్మికుల ఆరోగ్య రక్షణే ప్రభుత్వధ్యేయం**
**- వైద్య శిబిరం ప్రారంభించిన మంత్రి సత్యకుమార్ యాదవ్**



శ్రీసత్యసాయిజిల్లాప్రతినిధి మేజర్ న్యూస్: ధర్మవరం పట్టణంలో రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి మరియు ధర్మవరం నియోజకవర్గ శాసనసభ్యులు సత్య కుమార్ యాదవ్ మంగళవారం పలు ముఖ్యమైన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మొదటగా పట్టణంలో నూతన భారతీయ జనతా పార్టీ కార్యాలయాన్ని ఘనంగా ప్రారంభించి కార్యకర్తలకు ఉత్సాహం నింపిన మంత్రి సత్యకుమార్ యాదవ్, అనంతరం మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన స్వచ్ఛతా హి సేవ %-% సఫాయి మిత్ర సురక్ష శివిర్ కార్యక్రమంలో జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంలో సంస్కృతి సేవా సమితి ఆధ్వర్యంలో, వైదేహి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ సహకారంతో మున్సిపల్ కార్మికుల కొరకు ప్రత్యేక ఉచిత వైద్య శిబిరాన్ని మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులు తరచూ శారీరక శ్రమతో పాటు అశ్రద్ధ వహిస్తారు కాబట్టి వారిలో అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఎక్కువ. అందుకే ఈ వైద్య శిబిరం ప్రత్యేకంగా నిర్వహిస్తున్నాం అని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా ఇప్పటికే కోటి నలభై లక్షల కుటుంబాలకు ఉచిత వైద్య సహాయం అందిస్తున్నారు. దాదాపు 25 లక్షల రూపాయల వరకు ఖరీదైన చికిత్సలు కూడా ఉచితంగానే అందించబడుతున్నాయి అని తెలిపారు.ఈ శిబిరంలో క్యాన్సర్, రక్తపోటు (బిపి), షుగర్, కీళ్లు, ఎముకలు, కిడ్నీ, గ్యాస్ట్రోఎంటరాలజీ, న్యూరో, ఈ ఎన్ టి వంటి విభాగాలకు చెందిన ఆరోగ్య పరీక్షలు మున్సిపల్ కార్మికులకు నిర్వహించారు.

# వైసీపీ బెదిరింపు ధోరణి రాజకీయాలు మానుకోవాలి

**డిజిటల్ బుక్కుల పేరుతో అధికారుల్ని బెదిరిస్తారా..?**
**వెంకటాపురంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు**
**పంపిణీ చేసిన ఎమ్మెల్యే సునీత**



**చెన్నేకొత్తపల్లి,మేజర్ న్యూస్** అధికారం ఉన్న ఐదేళ్ల బెదిరింపులు, దౌర్జన్యాలతో పాలన సాగించిన వైసీపీ.. ఇంకా ఆ దోరణి మానలేదని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రాప్తాడు నియోజకవర్గంలోని పలువురు లబ్ధిదారులకు ఆమె రామగిరి మండలం వెంకటాపురంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. మొత్తం 23మంది లబ్ధిదారులకు 28లక్షల 06వేల రూపాయల విలువైన చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల ముఖ్య నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ఎమ్మెల్యే సునీతతో పాటు ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ . ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్సలు పొందిన వారికి సైతం సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థికంగా ఆదుకుంటున్నారన్నారు. మెడికల్ కళాశాలలను పీపీపీ మోడల్లో నిర్మాణాలు చేపడితే ప్రైవేటు పరం అంటూ దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. వైసీపీ నాయకులకు పీపీపీకి ప్రైవేటుకు తేడా గురించి అర్థమయ్యేలా ఎన్నిసార్లు చెప్పినా అర్థం కానట్టు నటిస్తున్నారన్నారు. పైగా డిజిటల్ బుక్కుల పేరుతో అధికారులను, పోలీసుల్ని బెదిరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వారు ఇలాగే వ్యవహరిస్తే.. రానున్న రోజుల్లో ప్రజలే తగిన బుద్ధి చెబుతారని ఎమ్మెల్యే సునీత అన్నారు.

## తాడిమర్రిలో దుర్గాష్టమి వైభవం

**భక్తులకు దుర్గా దేవి అలంకారంలో దర్శనమిచ్చిన అమ్మవారు**



**తాడిమర్రి , మేజర్ న్యూస్ :** దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అత్యంత ముఖ్యమైన రోజుగా భావించే దుర్గాష్టమి నాడు, తాడిమర్రిలోని ప్రసిద్ధ అమ్మవారి శాల భక్తులతో కిక్కిరిసి పోయింది. ఈ రోజున అమ్మవారు భక్తులకు శ్రీ దుర్గా దేవి అలం కారంలో దర్శనమిచ్చి, భక్తుల పూజలు అందు కున్నారు. దుర్గాష్టమి సందర్భంగా ఆలయాన్ని రంగురంగుల పూలతో, విద్యుద్దీపాలతో అలంకరించారు. ఉదయం నుంచే వేలాది మంది భక్తులు దుర్గా దేవి దర్శనం కోసం బారులు తీరారు. ఈ రోజున అమ్మవారికి ఎరుపు రంగు పట్టు వస్త్రాలు, ప్రత్యేక ఆభరణాలు అలంకరించారు. ఎనిమిది చేతుల్లో ఆయుధాలు ధరించి, సింహవాహినిగా ఉన్న అమ్మవారి రూపం భక్తులకు కనువిందు చేసింది. . ఈసందర్భంగా మాజీ ఆలయ కార్యనిర్వాహకులు ముంటి మదుగు శివరామయ్య మాట్లాడుతూ ఈ రోజు అమ్మవారిని దర్శించుకుంటే అసాధ్యమైన పనులు సైతం సుసాధ్యమవుతాయి, అని వివరించారు. ధర్మవరం మార్కెట్ యార్డ్ చైర్ పర్సన్ అంబటి అరుణ, సతీష్ అమ్మవారికి శాశ్వత పూజకు గాను రూ. 10,116 అందించారు . దుర్గా దేవికి నైవేద్యంగా సమర్పించిన కదంబం పులిహోరను భక్తులకు ప్రసాదంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్య వైశ్య మండల నాయకులు ముంటి మడుగు హర్ష వర్ధన్ ,వినోద్ కుమార్ , ప్రవీణ్ కుమార్ తాబ్బుల్ సత్య నారాయణ , గాధంసెట్టి రామ కిష్టయ్య , పాల్గొన్నారు.

## రోగులకు నాణ్యమైన వైద్య సేవలను అందించండి

**- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఫైరోజా బేగం**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** రోగులకు నాణ్యమైన వైద్య సేవలను అందించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఫై రోజా బేగం తెలిపారు. ఈ సందర్భంగా వారు మండల పరిధిలోని దర్శనమల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. తదుపరి అక్కడి రికార్డులను వారు పరిశీలించారు. ఓపి సేవలు సక్రమంగా అందుతున్నాయా లేదా రోగులను అడిగి తెలుసుకున్నారు. అలాగే ఈ హెచ్ ఆర్, ఏ బి హెచ్ ఏ, ఐడి గురించి ఆరా తీశారు. మండలంలో ఎక్కడైనా ఫీవర్ కేసులు నమోదు అవుతున్నాయా అని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అలాగే ల్యాబ్ రిజిస్ట్రేషన్ ను వెరిఫై చేయడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వన్నప్ప, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ దుర్గాదేవి అలంకరణలో అమ్మవారు



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ధర్మవరం పట్టణంలోని గాంధీ నగర్ గల దుర్గాదేవి అలంకరణ శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయంలో శరన్నవరాత్రులు మహోత్సవ వేడుకలు సందర్భంగా ఆలయ కమిటీ, భక్తాదులు నడుమ ప్రత్యేకత పూజా కార్యక్రమంలో అర్చకులు విజయకుమార్ నిర్వహించారు. అమ్మవారి దర్శనార్థం వేలాది సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకోవడం విశేషం. అనంతరం అమ్మవారు శ్రీ దుర్గాదేవి తొమ్మిదో రోజున అలంకరణలో భక్తాదులకు దర్శనం ఇచ్చారు. భక్తాదులకు అన్ని సౌకర్యాలను ఆలయ కమిటీ వారు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రెసిడెంట్ రంగం ఆది కమిటీ సభ్యులు ఎం లక్ష్మీ నరసింహులు, అన్న మల్లికార్జున, గజేంద్ర,పోలా నారాయణస్వామి, పెద్దకోట్ల శీన, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, ఆలయ సేవ కార్యకర్తలు పాల్గొన్నారు.

## దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో ఎమ్మెల్యే

**దుర్గాదేవి అలంకారంలో దర్శనమిచ్చిన ఎల్లమ్మ అమ్మవారు**
**అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన పరిటాల సునీత**



**చెన్నేకొత్తపల్లి, మేజర్ న్యూస్** రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్నారు. రామగిరి మండలం వెంకటాపురంలో ఎల్లమ్మ అమ్మవారి ఆలయంలో శరన్నవరాత్రి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. అమ్మవారు ప్రతిరోజు ఒక రూపంలో భక్తులకు దర్శనమిస్తున్నారు. మంగళవారం దుర్గాదేవి అలంకారంలో ఎల్లమ్మ అమ్మవారు దర్శనమిచ్చారు. ఎమ్మెల్యే పరిటాల సునీత కుటుంబ సభ్యులతో కలసి ఇవాళ ఉత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు తీర్థప్రసాదాలు అందజేయడంతో పాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అమ్మవారి ఆశీస్సులు అందరిమీద ఉండాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత ఆకాంక్షించారు.

## కుంటిమద్ది చెరువులో గంగ పూజ



**రామగిరి మేజర్ న్యూస్:** ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు మరియు రాప్తాడు శాసన సభ్యురాలు పరిటాల సునీతమ్మ చొరవతో జై కిసాన్ జై జవాన్ నినాదం తో ప్రతి ఒక్క చెరువు నీటితో నిండాలని కృతనిచ్చయంతో హంద్రీనీవా కాలవ ద్వారా గ్రామాలలోని ప్రతి చెరువుకి నీరు అందుతోంది. మంగళవారం కుంటిమద్ది చెరువు నిండి మరువ పారుతుంది. ఈ సందర్భంగా కుంటిమద్ది మరువలో మండల టిడిపి నాయకులు గంగ పూజ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చెరువు కట్ట ప్రెసిడెంట్ హర్షవర్ధన్, మండల టిడిపి యువ నాయకుడు మారుతి ప్రసాద్, వైస్ ప్రెసిడెంట్ వారధి, గ్రామ కమిటీ అధ్యక్షులు జై చంద్ర నాయుడు, స్టోర్ డీలర్లు రఘు రాములు, ఆనంద్, కమతం కిష్టప్ప, ఈడిగ చలపతి, ఎస్సీ లింగమయ్య, నాగరాజు, తరుణ్, శివ తదితరులు పాల్గొనడం జరిగింది .

## మేడాపురంలో ఘనంగా చౌడేశ్వరి దేవి కలశం ఊరేగింపు

**-భక్తులకు అన్నప్రసాదాలు వితరణ**



**చెన్నేకొత్తపల్లి: మేజర్ న్యూస్** దసరా పండుగ సందర్భంగా దేవి నవరాత్రులలో భాగంగా తొమ్మిదవ రోజు మేడాపురం గ్రామంలోని శ్రీ ఉమా నంజుండేశ్వర ఆలయం లోని (చౌడేశ్వరి దేవి ఆలయంలో) అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు ముందుగా అమ్మవారికి జలాభిషేకం గావించారు అనంతరం అమ్మవారిని ఆభరణాలు వివిధ రకాల పూల మాలలతో అలంకరణ గావించి భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా దేవాంగ కుల బాంధవులు ఆలయం పరిసర ప్రాంతాల ప్రజలు,మహిళలు పూజా కార్యక్రమంలో పాల్గొని అమ్మవారికి ఫలపుష్ప కర్పూర,తాంబూలాదులను సమర్పించారు. పూజ అనంతరం పూజారి తీర్థప్రసాదాలను భక్తులకు పంచిపెట్టారు.తదుపరిచౌడేశ్వరి దేవి అమ్మవారి కలశాన్ని పురోహితులు మంత్రోచ్చారణతో కలశాన్నిపూజించి స్థానిక రామస్వామి ఆలయం నుండి డప్పు వాయిద్యాలతో గ్రామ ప్రధాన వీధులలో ఊరేగింపుగా అమ్మవారి స్తోత్రాలు పటిస్తూ చౌడేశ్వరి దేవి ఆలయానికి చేరుకున్నారు తదుపరి భక్తులకు అన్న ప్రసాద వితరణ గావించారు.

## బిజెపి జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్‌ను కలిసిన బిజెపి నాయకులు చల్లా అరుణ్



**రొద్దం, మేజర్ న్యూస్ :** పుట్టపర్తి బిజెపి జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్ ను రొద్దంమండలానికి చెందిన బిజెపి నాయకులు చల్లా అరుణ్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు పార్టీని అందరితో కలిసి గ్రామ స్థాయిలోకి తీసుకువెళ్ళి పార్టీని బలోపేతం చేయాలని, సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నీరుగంటి వేణుగోపాల్, పెనుగొండ అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాసులు, మండల సీనియర్ నాయకులు మహాదేవ, నారాయణరెడ్డి, రవిశంకర్, మోహన్ రాజు, చిక్కప్ప, ప్రకాష్, కే లింగమయ్య, కలిపి నరసింహులు, రుద్రమ నాయుడు, సూర్యానారాయణ రెడ్డి, సురేష్, నరేష్, చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ మెడికల్ కళాశాలలను

# ప్రైవేట్‌పరం చేయొద్దు

హిందూపురం మేజర్ న్యూస్ : హిందూపురంలో అంబేద్కర్ సర్కిల్ వద్ద వైసిపి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు నరసింహమూర్తి ఆధ్వర్యంలో నేతలు, కార్యకర్తలు ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటుపరం చేసే ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ నిరసన తెలిపారు. అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించి రోడ్డుపై బైఠాయించారు. వైసిపి నాయకులు మాట్లాడుతూ మాజీ సీఎం వైఎస్ జగన్ కేంద్ర సహకారంతో 17 మెడికల్ కళాశాలలు మంజూరు చేయించారని, వాటిని ప్రైవేటుపరం చేయాలన్న ఆలోచన బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు నష్టం చేస్తుందని విమర్శించారు. ప్రభుత్వ రంగాలను ప్రైవేటుపరచడం ప్రజలకు నష్టమని, ఇప్పటికైనా ప్రభుత్వం తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మడకశిర వైసిపి సమన్వయకర్త ఈరలక్కప్ప, హిందూపూర్ వైసిపి నాయకుడు గుడ్డంపల్లి వేణు రెడ్డి,వైసీపీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు నరసింహమూర్తి, స్థానిక



నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షుడు సూర్య మోహన్. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుట్టపర్తి తిప్పన్న,కొత్తచెరువు రామాంజి నేయులు, గారి ప్రతినిధి సాయి, హిందూపురం ఎస్సీ సెల్ నాయకులు శివ, నవీన్ ,శ్రీరాములు, శంకర్, నరసింహులు, రాష్ట్ర మైనార్టీ విభాగం కార్యదర్శి అమానుల్లా, ఫారుక్ తదితరులు పాల్గొన్నారు ,జిల్లా, రాష్ట్ర స్థాయి వైసిపి ఎస్సీ సెల్ నాయకులు, మైనారిటీ విభాగ నేతలు పాల్గొన్నారు.

## బొలెరో, బైకు ఢీ.. ఒకరు మృతి



అగళి మేజర్ న్యూస్: మండల పరిధిలోని జంగమరపల్లి చెక్ పోస్ట్ వద్ద మంగళవారం బొలెరో వాహనం బైకును ఢీకొట్టడంతో యువకుడు మృతి చెందాడు. స్థానికులు తెలిపిన కథనం మేరకు రొ ళ్ళ మండలం రంగనపల్లి గ్రామానికి చెందిన ఒక్కలి గ కులం మేల్ గిరి య ప్ప కుమారుడు రంగనాథ్ (26) మధుగిరి తాలూకా మిడిగేశి ఓబళి నీరకల్లు గ్రామము హో లప్ప కు చెందిన బొలెరో వాహనం ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. బొలెరో వాహనం పల్టీలు కొట్టి పొలంలోకి వెళ్లిపోయింది. ఇంతలో బొలెరో వాహనం నుంచి డ్రైవర్ హోలప్ప దిగి పారిపోయాడు. అగళి మండలంలోని ఉల్లేకెర గ్రామంలోని తన అక్క ఇంటిలో దసరా పండుగకు వెళ్లి భోజనం ముగించుకొని తన గ్రామం రంగనపల్లికి బైక్ లో తిరిగి వెళుతుండగా ఎదురుగా వస్తున్న బొలెరో వాహనం ఢీకొట్టడంతో తలకు బలమైన రక్త గాయాలు తగిలి ముళ్ళ కంపలో పడి అక్కడికక్కడే మృతి చెందాడు. ప్రమాద సంఘటన తెలుసుకున్న తల్లిదండ్రులు చేరుకుని రంగనాథ్ మృతి చెందడంతో కన్నీటి పర్యంతమయ్యారు. మృతుడు రంగనాథ్ కు మధుగిరి తాలూకా మిడిగేశి ఓబళి,రెడ్డిహళ్లి సమీపానగల సత్తగానహళ్లి గ్రామంలో పెద్దలు ఇటీవలే పెండ్లి కుదుర్చి శివరాత్రికి వివాహం నిశ్చయించారు. ఇంతలోనే ఇంతటి ఘోరం జరిగిపోయింది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని రంగనాథ్ మృతదేహాన్ని తల్లిదండ్రులకు అప్పగించి బొలెరో వాహనమును, బైక్ ను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## పని ఒత్తిడి తగ్గించండంటూ ఏపిఎంకు వినతి



అమరాపురం మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని స్థానిక హేమా మండల సమైక్య కార్యాలయం నందు మండలంలోని ఆనిమేటర్ల యూనియన్ ఆధ్వర్యంలో హేమా మండల సమైక్య ఏపిఎం ముత్యాలప్పకు పని ఒత్తిడి తగ్గించండి అంటూ వినతి పత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ ఫైవ్ జి మొబైల్ ఇచ్చేంతవరకు ఆన్లైన్ పనులు అక్టోబర్ 1 నుండి చేయలేమని తెలియజేస్తూ అలానే ఇతర సమస్యలను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఇప్పటికే బకాయి వేతనాలు, ఆన్లైన్ పనివారాన్ని, కాల పరిమితి సర్కులేషన్ రద్దుచేసి, కనీస వేతనం చెల్లించేలా, హెచ్ఆర్ పాలసీ అమలు చేసి, 10 లక్షల గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, అర్హులైన వారిని సీసీలుగా ప్రమోషన్స్ సౌకర్యం కల్పిస్తూ, రెండు సంవత్సరాల శ్రీనిధి ఇన్సెంటివ్, రాజకీయ వేధింపులు అక్రమ తొలగింపులు అడ్డుకట్ట ఇలాంటి డిమాండ్లను పరిష్కరించి అని మీటర్ల సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రం అందజేస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అని మేటర్ల మండల యూనియన్ అధ్యక్షురాలు పద్మ మరియు మండలంలోని యానిమేటర్లు పాల్గొన్నారు.

## రెడ్డి చెరువుపల్లిలో స్మార్ట్ కార్డ్స్ పంపిణీ



గోరంట్ల, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని రెడ్డిచెరువుపల్లి గ్రామ పంచాయతీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు రాష్ట్ర మంత్రి సవితమ్మ ఆదేశాల మేరకు రెడ్డిచెరువుపల్లి గ్రామ పంచాయతీ కేంద్రంలో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరిగింది. నిత్యావసర వస్తువుల పంపిణీలో పారదర్శక విధానాన్ని పాటించడానికి రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు స్మార్ట్ కార్డ్స్ ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నిడిమామిడప్ప డీలర్ రమణ, మాజీ ఎంపీటీసీ శ్రీనివాసులు, మూర్తి, అక్కలప్ప, శ్రీనివాసులు, చలపతి, వెంకటేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## జిల్లా ఫుడ్ సేఫ్టీ సలహా మండలి సభ్యులుగా జి సురేష్ కుమార్

పుట్టపర్తి రూరల్ మేజర్ : సత్య సాయి జిల్లా ఫుడ్ సేఫ్టీ సలహా మండలి సభ్యులుగా జి సురేష్ కుమార్ నియామక పత్రం జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి రామచంద్ర నుండి అందుకున్నట్టు తెలియజేశారు. జిల్లా ఫుడ్ సేఫ్టీ సలహా మండలి చైర్మన్ గా జిల్లా కలెక్టర్ గారు , సెక్రటరీగా డిఎం అండ్ హెచ్ ఓ , సెక్రటరీగా ఫుడ్ సేఫ్టీ అధికారి , మరియు సలహా మండలి సభ్యులుగా జిల్లా ఎస్పీ, జిల్లా పౌరసర శాఖ అధికారి, వినియోగదారుల సంఘాల మంచి ఇద్దరు , సభ్యులుగా కొనసాగుతారని తెలిపారు. జిల్లా వినియోగదారుల సంఘాల నుంచి జి సురేష్ కుమార్ పుట్టపర్తి మరియు రామిరెడ్డి కదిరి ఎన్నుకున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా కల్తీ విక్రయిస్తున్న వారిపై ప్రత్యేకంగా ఉంచి శ్రీ సత్యసాయి జిల్లా ప్రజలకు కల్తీ లేని ఆహారము అంది ఎందుకు కృషి చేస్తామని తెలియజేశారు. జిల్లా వ్యాప్తంగా టెస్టింగ్ సాల్ట్ విచ్చలవిడిగా అమ్ముతున్నారని దీనివల్ల ప్రజలు చిన్న పిల్లలు వివిధ రకాల జబ్బులకు లోన్ అవుతారని అందుకోసం దీనిని నివారించడానికి రానున్న సమావేశంలో అధికారుల దృష్టికి తీసుకువెళ్లి జిల్లా వ్యాప్తంగా టెస్టింగ్ సాల్ట్ లేకుండా చేయడానికి కృషి చేస్తామని తెలియజేశారు.

## వైసీపీ నుంచి టీడీపీలోకి చేరిన 7 కుటుంబాలు

### కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మంత్రి సవిత



సోమందేపల్లి, మేజర్ న్యూస్ : సోమందేపల్లి మండలంలోని ఛాలకూరు గ్రామానికి చెందిన ఏడు వైసీపీ కుటుం బాలు వైసిపి పార్టీ వీడి రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌలి శాఖల మంత్రి సవిత సమక్షంలో తెలుగుదేశం పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి మంత్రి సవితమ్మ ఆహ్వానించారు. సందర్భంగా పార్టీలోకి చేరిన వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై పార్టీలోకి చేరామన్నారు. అదేవిదంగా పెనుకొండ నియోజకవర్గంలో మంత్రి సవితమ్మ సారథ్యంలో నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సోమందేపల్లి మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## స్వస్థనారి స్వస్త్ పరివార్ అభియాన్



అమడగూరు, మేజర్ న్యూస్: మండలంలోని జేకే పల్లి సచివాలయం లో మంగళవారం స్వస్థనారి సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం (ఆరోగ్య కరమైన మహిళలు బలమైన కుటుంబాలు కార్యక్రమం) నిర్వహించడం జరిగింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉమ్మడిగా చేపట్టిన ఈ కార్యక్రమంలో ప్రతి మహిళా ఖచ్చితంగా వైద్య పరీక్షలు చేయించుకొని ఈ కార్యక్రమం ను సద్వినియోగం చేసుకోవాలని తెలియ చేశారు. ఐసిడియస్ సూపర్వైజర్ గంగాదేవి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సమతుల ఆహారం తీసుకోవాలని ము ఖ్యంగా మహిళలు, కిషోర బాలికలు తమ ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలన్నారు. అంగన్వాడి కార్యక ర్తలు పౌష్టికాహారం సంబంధించిన స్టాల్స్ ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్య క్రమంలో సర్పంచ్ పి. రమణమ్మ, హెల్త్ సూపర్ వైజర్ లు ఇర్ఫాన్ బాషా, యమ్ యల్. హెచ్.పి.లు , కార్తీక్ రెడ్డి, భిక్షావతి, బిక్షావతి, సోబియా, ఏ. యన్ యమ్ లు ఆ శాంసన్, త్రివేణి, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్మార్ట్ బియ్యం కార్డులు పంపిణీ



నల్లమాడ, మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన నల్ల మాడలో డీలర్ మైలే శంకర్ తెదేపా నాయకులు ఆధ్వర్యం లో మంగళవారం స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ప్రభుత్వం నుంచి వచ్చిన నూతన స్మార్ట్ రేషన్ కార్డులను వార్డుల వారీగా ప్రతి ఇంటికి వెళ్లి పంపిణీ చేస్తున్నట్లు వారు తెలిపారు. ఈ స్మార్ట్ కార్డు వలన ఎన్నో ఉపయోగాలు ఉన్నా యని వారు వివరిం చారు. కార్డుదారులు వినియోగించుకొని ప్రతి ఒక్కరు స్మార్ట్ కార్డును తీసుకోవాలని వారు కోరారు.

## పౌర హక్కులు,రాజ్యాంగ హక్కులపై ప్రజలకు అవగాహన కార్యక్రమం..

### - పట్టణ సిఐ నగేష్ బాబు.



మడకశిర, మేజర్ న్యూస్: పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా స్థానిక పట్టణంలోని వాల్మీకి సర్కిల్ వద్ద మంగళవారం పట్టణ సిఐ నగేష్ బాబు భారత రాజ్యాంగంలో ప్రజలకు కల్పించిన రాజ్యాంగ హక్కులు, విధులు అదేవిధంగా సమానత్వం, న్యాయం, సోదరభావం వంటి అంశాల యొక్క ప్రాముఖ్యత పై ఆయన ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రజలు చట్టాన్ని గౌరవించాలన్నారు, సమాజంలో శాంతి అదేవిధంగా సామరస్యాన్ని కొనసాగించాలని ఆయన ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ ముత్యాలప్ప, పోలీస్ సిబ్బంది, పట్టణ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## దుర్గాదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చిన కన్యకా పరమేశ్వరి



తనకల్లు, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని స్థానిక శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో జరుగుతున్న దసరా ఉత్సవాలు అత్యంత వైభ వంగా కొనసాగుతున్నాయి. నవరాత్రులలో భాగంగా దుర్గాష్టమిని పురస్కరించుకొని మంగళవారం కన్యకా పరమేశ్వరి అమ్మవారు భక్తులకు దుర్గాదే అలంకారంలో దర్శనమిచ్చారు. అమ్మవారికి అర్చకులు ప్రత్యేక పూజలు, కుంకుమార్చనలు, అష్టోత్తర శతనామార్చన కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే, భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. దసరా ఉత్సవాలు ముగిసే వరకు ప్రతి రోజు అమ్మవారిని వివిధ రూపాల్లో అలంకరించి భక్తులకు దర్శనం కల్పిస్తామని ఆలయ కమిటీ సభ్యులు తెలియజేశారు. ఈ పూజ కార్య క్రమంలో గ్రామస్తు లతోపాటు ఆర్యవైశ్యులు, మహిళలు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ కాపునాడు సేవా సమితి మండల అధ్యక్షుడిగా దాసరి శ్రీనివాసులు



బుక్కపట్నం మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాపునాడు సేవా సమితి బుక్కపట్నం మం డలం కన్వీనర్ గా జాతీయ అధ్యక్షుడు మల్లెల శివ నాగేశ్వ రరావు ఆధ్వర్యంలో కమిటీని ఎన్నుకోవడం జరిగింది బుక్కపట్నం మండలం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కాపునాడు సేవా సమితి మండల అధ్యక్షుడిగా దాసరి శ్రీనివాసులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని తెలియజేశారు దాసరి శ్రీనివాసులు మాట్లాడుతూ మండలం పరిధిలో కాపు సంఘం అభివృద్ధికి కృషి చేస్తూ సంఘం మరింత అభివృద్ధి చెందింది తోడ్పడుతానని తెలియజేశారు. అనంతరం జాతీయ అధ్యక్షుడికి దృశ్యాలువాతో సత్కరించి మెమొంటోళ్లు అందజేశారు ఈ కార్యక్రమంలో బుక్కపట్నం మండలం కాపునాడు నాయకులు టైలర్ శివ నారాయణస్వామి, దాసరి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

### ప్రకృతిని కాపాడటం

# మన అందరి కర్తవ్యం

**- పచ్చదనం విస్తరణలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి**
**- అమ్మ పేరుతో విదిగా మొక్కలు నాటాలి.. మంత్రి సత్యకుమార్**



**శ్రీసత్యసాయి జిల్లాప్రతినిధి మేజర్ న్యూస్:** ప్రకృతిని కాపాడడం మన అదరి బాధ్యత అని ప్రధానమంత్రి మోడీని స్ఫూర్తిగా తీసుకొని అమ్మ పేరుతో పచ్చదనం పెంపు కోసం ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మాత్ యులు సత్య కుమార్ యాదవ్ పిలుపునిచ్చారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు దేశవ్యాప్తంగా జరుగుతున్న నమో వనం %-% ఏక్ పెడ్ మాకే నామ్ (అమ్మ పేరుతో ఒక మొక్క) ఉద్యమంలో భాగంగా మంగళవారం ధర్మవరం పట్టణంలోని ఎల్సీకే పురంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి మరియు ధర్మవరం నియోజకవర్గ శాసనసభ్యులు సత్యకుమార్ యాదవ్ పాల్గొని మొక్కలు నాటారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ ప్రకృతి పరిరక్షణ మన అందరి బాధ్యత. పర్యావరణ సంతులనం కాపాడుకోవడమే కాదు, మన తల్లుల పట్ల కృతజ్ఞతగా ప్రతి ఒక్కరూ ఒక చెట్టు నాటాలి. తల్లి మనకు జీవితం ఇచ్చింది, అలాగే ప్రకృతి మనకు ఆహారం, నీరు, ఆక్సిజన్ ఇస్తోంది. ఈ రెండింటిని గౌరవించేందుకు ఈ ఉద్యమం ఒక విశిష్టమైన అవకాశం. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు ప్రతి ఒక్కరూ అమ్మ పేరుతో ఒక మొక్క నాటాలని కోరుతున్నాను అని పిలుపునిచ్చారు. అదేవిధంగా చెట్లు నాటడం మాత్రమే కాకుండా వాటిని పెంచి పెద్దవిగా చేయడం మన బాధ్యత, పచ్చదనం పెంపుతో వాతావరణ మార్పులకు ఎదుర్కోవచ్చు, మనం నాటిన మొక్కలు భవిష్యత్ తరాలకు ఆక్సిజన్, నీడ, ఆహారం అందిస్తాయి, ధర్మవరం నియోజకవర్గాన్ని పచ్చదనంతో నింపే కృషిలో అందరూ భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు గూడ్స్ దేవానంద్, బిజెపి జిల్లా అధ్యక్షులు జిఎం. శేఖర్, మున్సిపల్ శానిటరీ అధికారులు, మున్సిపల్ సిబ్బంది, మండలాల అధ్యక్షులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రశాంతి నిలయంలో ఘనంగా ఆయుధ పూజ

**కొనసాగుతున్న వేద పురుష సప్తహ జ్ఞాన యజ్ఞం..**

**పుట్టపర్తి. మేజర్ న్యూస్:** దేవీ నవరాత్రి వేడుకలలో భాగంగా దుర్గాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆధ్యాత్మిక కేంద్రమైన పుట్టపర్తి ప్రశాంతి నిలయంలో ఆయుధ పూజలు ఘనంగా జరిగాయి. ప్రశాంతి నిలయంలోని సాయి కుల్వంత్ సభ మందిరంలో మంగళవారం ఉదయం శ్రీ సత్య సాయి ట్రస్ట్ సభ్యులు స్వర్ణ రథంతో పాటు శ్రీ సత్య సాయి బాబా వినియోగించిన వాహనాలు, ప్రస్తుతం ట్రస్టు సభ్యులు వినియోగిస్తున్న వాహనాలతో పాటు పలు వాహనాలకు పూజలు నిర్వహించారు. దేవీ నవరాత్రి వేడుకలలో భాగంగా మంగళవారం ఉదయం సాయి కుల్వంత్ సభ మందిరంలో దుర్గాష్టమితో పాటు రుద్ర హోమం, సహస్ర లింగార్చన, సూర్య నమస్కారాలు నిర్వహించారు. అనంతరం శ్రీ సత్య సాయి ట్రస్టు సభ్యులు స్వర్ణ రథంకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సత్యసాయిబాబా వినియోగించిన వాహనాలకు పూజలు నిర్వహించిన అనంతరం పూర్ణచంద్ర ఆడిటోరియంలో జరుగుతున్న వేద పురుష సప్తహ జ్ఞాన యజ్ఞంలో పాల్గొన్నారు. దేవీ నవరాత్రి వేడుకలలో భాగంగా ఐదవ రోజైన మంగళవారం వేద పురుష సప్తహ జ్ఞాన యజ్ఞంలో పాల్గొని మహాక్రతువు నిర్వహించారు. దుర్గాష్టమి వేడుకలలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





## ఆటంకం లేకుండా ప్రజలకు వైద్య సేవలు అందించాలి

**డి.యం.ఎచ్ ఓ.డాక్టర్ ఈ బి దేవి**



**అనంతపురం, మేజర్ న్యూస్,** జిల్లా లోని 45 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల యందు పనిచేస్తున్న రెగ్యులర్ డాక్టర్లు వారి యొక్క సర్వీస్ నిబంధనలలో మార్పులు కోసం ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూసెప్టెంబర్ 30 వ తేదీ నుండి స్ట్రయిక్ లో వెళ్ళినందున ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ల యందు ప్రతి రోజు ప్రజలకు అందించేటువంటి వైద్య సేవలుకు ఎలాంటి ఇబ్బందులు , ఆటంకాలు కలగకుండా రాష్ట్ర స్థాయి అధికారులు మరియు జిల్లా కలెక్టర్ గారి ఆదేశాలు మేరకు తాత్కాలికంగా వైద్యపరిషత్ ఆసుపత్రులలో పనిచేస్తున్న 28 మంది వైద్యులు ను, అలాగే ప్రభుత్వ వైద్య కళాశాల పరిధిలో పనిచేసే 26 మంది వైద్యులను ప్రభుత్వం నియమించిందని వీరిని వివిధ ప్రాథమిక వైద్య కేంద్రాలకు నియమిస్తూ ఆదేశాలు జారీ చేయడం జరిగిందని తెలిపారు .అలాగే అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు నందు పనిచేస్తున్న పారామెడికల్ సిబ్బంది ని కలుపుకొని ఆసుపత్రి యందు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు సమయ పాలన పాటించి వైద్య సేవలు అందించాలని తెలిపారు పట్టణ ఆరోగ్య కేంద్రంలో వైద్య అధికారులు, సిబ్బంది సేవలు యథావిధిగా అందుబాటులో ఉంటాయని ఒక ప్రకటనలో తెలిపారు . ఎక్కడైనా వైద్య సేవలు అందించే విషయంలో నిర్లక్ష్యం లేదా ఇబ్బందులు తలెత్తితే వెంటనే చర్యలు చేపట్టడానికి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం నందు కంట్రోల్ రూము ఏర్పాటు చేయడం జరిగిందని అలాంటి పరిస్థితులలో 08554 -235603 ల్యాండ్ లైన్ నంబర్ కు ఫోన్ చేయవచ్చని తెలిపారు.వైద్య సేవలు సక్రమంగా అందేలా చూడాల్సిన బాధ్యత వైద్య శాఖ ప్రోగ్రాం అధికారులకు ప్రాంతాల వారీగా కేటాయించడం జరిగిందని డి యం హెచ్ ఓ తెలిపారు.మొత్తం మీద జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు యందు ప్రజలకు వైద్య సేవలు అందించడానికి అన్ని విధాల చర్యలు తీసుకుంటున్నాం అని తెలిపారు.

### చౌడేశ్వరీ మాత

## ఆలయంలో చండీయాగం

**హిందూపురం మేజర్ న్యూస్ :** హిందూపురంలోని చౌడేశ్వరీ విరూపాక్ష స్వామి దేవాలయంలో దేవాంగ సంక్షేమ సంఘం వారి ఆధ్వర్యంలో చండి యాగం ఘనంగా నిర్వహించారు. దేవాలయ అర్చకులు నవీన్ శర్మ శ్రీనివాసులు నాగేంద్ర శ్రీనాథ్ మహేష్ విగ్నేష్ స్వామి వారి బృందం చండియాగం విశిష్టత దాని ఫలితాలు ఎలావుంటాయో వివరించారు. ఉదయం నుండి మధ్యాహన్నాం వరకు వేదామంత్రాలతో ఎంతో శ్రద్ధానిస్టులతో అధ్యాత్మిక క్షేత్రమైన చౌడేశ్వరీ మాత ఆలయంలో చండియాగం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్బంగా అగ్నిహెూమం లో పూర్ణాహుతిని సమర్పించారు. తొలత అమ్మవారిని పూలతో అలంకరించి విశేష పూజలు చేసారు. చిన్నారి చిరంజీవులను పూజించారు వారిని దైవలుగా భావించి వారిని పూజించే సంస్కృతి ఆహుతులను ఆకట్టుకుంది. నవీన్ శర్మ మాట్లాడుతూ మనసంప్రదాయాలను కాపాడాలని అదేవిదంగా ఆలయంలలో పూజలు చేసే స్వాములను గౌరవించాలని ఇది మన ధర్మమని పేర్కొన్నారు. అనంతరం తీర్థ ప్రసాదాలు నైవేద్యం భక్తులకు అందించారు. ఈ కార్యక్రమం లో దేవాంగం శంకరప్ప, సోమశేఖర్ ,రాజశేఖర్ , మల్లప్ప, వెంకటస్వామి, చంద్రిమోలేశ్వర గుప్తా , గోశాల సుధాకర్ , రంగనాథ్, తిరుమల పాదయాత్ర బృందం భజన బృందం పెద్దఎత్తున భక్తులు పాల్గొన్నారు.



జనం కోసమే
నేటి దినపత్రిక సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
వాక్ ఇన్ ఇంటర్వ్యూ..
సబ్ ఎడిటర్లు కావలెను..
తెలుగు భాషపై పట్టుండి..
కంప్యూటర్ పరిజ్ఞానం కలిగి ఉన్న
సబ్ ఎడిటర్లు కావలెను.. సీనియార్టీకి మొదటి ప్రాధాన్యత
కల్పించడం అయినది..
సంప్రదించండి..
రీజినల్ మేనేజర్,
6301107116
నేటి దినపత్రిక సూర్య,
స్థానిక కార్యాలయం,
ఆదిమూర్తినగర్, లిటిల్ ఫ్లవర్
స్కూల్ వద్ద, అనంతపురము

## జిల్లా ఎం ఈ ఎఫ్ ప్రధాన కార్యదర్శిగా శానిటరీ ఇన్స్పెక్టర్ శంకర్ నియామకం



**హిందూపురం మేజర్ న్యూస్:** – ఆంధ్రప్రదేశ్ ఎం ఇ ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా హిందూపురం మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ పి శంకర్ ను నియమించినట్లు రాష్ట్ర ఎం ఈ ఎఫ్ ప్రెసిడెంట్ దేవర పల్లి బిక్ష లు నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎం ఈ ఎఫ్ నాయకుడు రామకృష్ణ నుండి నియామక పత్రం శంకర్ అందుకున్నాడు, ఎం ఈ ఎఫ్ పట్ల మీకున్న శ్రద్ధ ,భక్తి, నిబద్ధత, సేవా భావం కలిగిన వ్యక్తిగా గుర్తించి మిమ్మల్ని జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించినట్లు నియామక పత్రంలో కనపరిచారు.జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎంపిక చేసిన రాష్ట్ర ప్రెసిడెంట్ దేవర పల్లె బిక్షలు, సహాయ సహకారాలు అందించిన నాయకులకు శంకర్ కృతజ్ఞతలు తెలిపారు. ఎం ఈ ఎఫ్ అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

# ప్రతి గ్రామం ప్రతి పట్టణం అభివృద్ధి దిశగా ముందుండాలి

- మౌలిక సదుపాయాల పనులను వేగవంతం చేయాలి
-సమీక్షా సమావేశంలో మంత్రి సత్యకుమార్



**శ్రీసత్యసాయి జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్:** ధర్మవరం నియోజకవర్గ అభివృద్ధి పనుల పురోగతిపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ రెండవ రోజు మంగళవారం అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ధర్మవరం పట్టణంలోని ఎన్డీఏ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశానికి రహదారులు, భవనాలు, పంచాయతీరాజ్, మున్సిపల్ శాఖలకు చెందిన ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ %-% నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలన్నింటినీ వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రత్యేకంగా రోడ్లు, వంతెనలు, కాల్వలు, భవనాల నిర్మాణ పనులు సకాలంలో పూర్తయ్యేలా చూడాలని సూచించారు. ఇప్పటికే జరుగుతున్న రహదారుల పనుల పురోగతిని సమీక్షించి, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నాణ్యతతో పనులు చేయాలని ఆదేశించారు. అలాగే, పారిశుద్ధ్యం, మురుగునీటి పారుదల, మంచినీటి సరఫరా, ప్రజారోగ్యం వంటి అంశాలపై సవివరంగా విచారించారు. పట్టణంలో చెత్త సేకరణ, డ్రైనేజ్ వ్యవస్థ మెరుగుపరిచే చర్యలు తీసుకోవాలని, గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సమస్యలు లేకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. ధర్మవరం నియోజకవర్గ ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పన నా ప్రథమ కర్తవ్యం. అధికారులందరూ సమన్వయంతో పని చేసి, అన్ని అభివృద్ధి కార్యక్రమాలను సమయానికి పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలి. ప్రతి గ్రామం, ప్రతి పట్టణంలో సమస్యలు పరిష్కారమయ్యేలా కట్టుదిట్టమైన పర్యవేక్షణ కొనసాగిస్తాము అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యదర్శి సంధి రెడ్డి శ్రీనివాసులు, మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు, రహదారులు, భవనాలు, పంచాయతీరాజ్, మున్సిపల్ శాఖల అధికారులు, మండలాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## భక్తుల దర్శనార్థం...
# శమీ వృక్షం రహదారి పొడవున కంప చెట్లు తొలగింపు

పంచాయతీ కార్యదర్శి గౌస్ సాహెబ్



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** విజయదశమి పండుగను పురస్కరించుకొని యావన్మంది ప్రజలు శమీ వృక్షాన్ని దర్శించుకునేందుకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రధాన రహదారి పొడవునా ఉన్న అడ్డంకులను తొలగించాలని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, ఆయన సోదరులు తెదేపా నాయకులు పయ్యావుల శ్రీనివాసులు ఆదేశించినట్లు పంచాయతీ కార్యదర్శి గౌస్ సాహెబ్ మంగళవారం తెలిపారు. గత రెండు రోజుల నుంచి పంచాయతీ కార్యదర్శి గౌస్ సాహెబ్ పర్యవేక్షణలో పంచాయతీ సిబ్బంది శమీ వృక్షం రహదారి వెంబడి ఉన్న కొంప చెట్లు తొలగింపు చర్యలు చేపట్టారు. విజయదశమి పర్వదినం సందర్భంగా యావన్మంది ప్రజలు పట్టణ శివారు గుంతకల్లు ప్రధాన రహదారి వద్ద ఉన్న శమీ వృక్షాన్ని దర్శించుకోవడం ప్రతి ఏడాది ఆనవాయితీగా వస్తోంది. అయితే ఆ ప్రాంతం పొడుగునా కంపచెట్లు పెరిగి, రహదారి గుంతల మయంగా మారడంతో అక్కడ రోడ్డు పొడవునా శుభ్రత చర్యలు చేపట్టినట్లు తెలిపారు. దీంతో శమీ వృక్షానికి వెళ్లే దారి, అక్కడే ఉన్న స్మశాన వాటికకు వెళ్లే మార్గంలో ఉన్న కంప చెట్లు, మట్టి కుప్పలు జెసిబి తో తొలగించినట్లు తెలిపారు. గుంతకల్ రోడ్డు ప్రోహిబిషన్ ఎక్సైజ్ కార్యాలయం నుంచి గ్రామ పంచాయతీ డంపింగ్ యార్డ్ వరకు ఉన్న కంపు చెట్లు, ఇతరత్రా వ్యర్థాలను పూర్తిగా తొలగించినట్లు పంచాయతీ కార్యదర్శి వెల్లడించారు. భక్తులకు షమీ వృక్షం దర్శనార్థం ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దారి పొడవునా గ్రావెల్ వేయించి జెసిబి తో చదును చేయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేస్త్రీలు రామాంజనేయులు, లేపాక్షి, జైనుసాబ్, మహేష్, చిన్న రామాంజనేయులు, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుడు
# అబ్దుల్ ఖాదర్‌కి కీర్తిరత్న పురస్కారం



**వజ్రకరూరు, మేజర్ న్యూస్ :** మండలంలోని గంజికుంట గ్రామ మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న అబ్దుల్ ఖాదర్ ను సెప్టెంబర్ 29 సోమవారం తెలంగాణ రాష్ట్ర భాష సాంస్కృతిక శాఖ సౌజన్యంతో భవాని సాహిత్య వేదిక ఆధ్వర్యంలో జాతీయ స్థాయి కీర్తి రత్న పురస్కారాన్ని, ప్రశంసా పత్రము స్వర్ణ కంకణాన్ని బహుకరించినట్లు సామాజిక కార్యకర్త ఎంపీ మల్లికార్జున తెలిపారు. ఆయన మంగళవారం విలేకరులతో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలోని కరీంనగర్ చౌదురి కళా పీఠం - హైదరాబాద్ సంయుక్త నిర్వహణలో మేరా భారత్ మహాన్ పుస్తక ఆవిష్కరణ సభ, కవి సమ్మేళనాన్ని రవీంద్ర భారతిలో నిర్వహించారు. తెలుగు భాషలో విశిష్ట కృషిని చేస్తూ సాహిత్య రంగంలో రచనలు చేస్తున్న ఉపాధ్యాయుడిని ప్రశంసిస్తూ భవాని సాహిత్య వేదిక అధ్యక్షులు డాక్టర్ వైరాగ్యం ప్రభాకర్ ఈ అవార్డును ప్రధానం చేశారు. తెలుగు భాషలో మరిన్ని రచనలు చేసి, జాతీయ స్థాయిలో తెలుగు భాషా ఖ్యాతిని పెంచాలని వక్తలు ప్రోత్సహించినట్లు చెప్పారు. అవార్డు రావడం పట్ల తనకు ఆనందంగా ఉందని, తెలుగు భాషాభివృద్ధికి తన వంతుగా కృషి చేస్తానని అవార్డు గ్రహీత ఉపాధ్యాయుడు అబ్దుల్ ఖాదర్ తెలిపారు.

# డిజిటల్ బుక్ పోస్టర్లు విడుదల

**కుందుర్పి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన కుందుర్పిలో వైసీపీ మండల కన్వీనర్ కురుబ హనుమంతరాయుడు ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం స్థానిక వైయస్సార్ విగ్రహం ముందు డిజిటల్ బుక్ పోస్టర్లను విడుదల చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వైసిపి నాయకులు, కార్యకర్తలను టార్గెట్గా చేసుకుని అనేక దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని అలాంటి వారి వివరాలను డిజిటల్ బుక్ లో ఉంచి వైసిపి ప్రభుత్వం వచ్చాక చట్టప్రకారం వారు లెక్కలు సరి చేస్తామన్నారు. మండలంలోని ప్రతి గ్రామానికి వెళ్లి కార్యకర్తలను కలుస్తామన్నారు. పార్టీ బలోపేతానికి గ్రామ స్థాయి నుంచి ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ, కమలనాగరాజు, వైస్ ఎంపీపీ భీంరెడ్డి, వాల్మీకి కార్పొరేషన్ రాష్ట్రమాజీ డైరెక్టర్ కేంచంపల్లి పాలక్షి, సర్పంచులు, మారుతీశ్వరి రామ్మూర్తి, వరలక్ష్మి వెంకటేష్, జగన్, గంగాధర్, ముస్లిం మైనార్టీ జిల్లానేత అత్తావుల్లా మరియు ఎంపీటీసీ సభ్యులు, మాజీ, తాజా ప్రజా ప్రతినిధులు, ప్రజాసంఘాలు జిల్లా నాయకులు ఆలూరి నరేష్, ఎర్రగుంటహనుమంతు,కదరంపల్లి అంజి, సోషల్ మీడియా కోఆర్డినేటర్ కరిగానపల్లి రాజు నాయకులు గార్మెంట్ గోపాల్, కురకుల నాగేంద్ర, లచన్న, శీర్ల మంజునాథ్, అనేక మంది పార్టీ అనుబంధ సంఘాల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



## నిరుద్యోగ యువతకు
# ఉద్యోగ ఉపాధి అవకాశాలు..

**రామగిరి మేజర్ న్యూస్:** అనంతపురం మరియు సత్యసాయి జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించనున్నారు అని ధర్మవరం జాబ్స్ కోఆర్డినేటర్ అనంతలక్ష్మి తెలిపారు. ఆమె మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు ఇది సువర్ణ అవకాశం అని,ఇంటర్ చదివి ఉద్యోగం కోసం ఎదురు చూస్తున్న వారు 19సంవత్సరాల నుండీ 26 సంవత్సరాల మధ్య వయసు కలిగిన యువతీ యువకులకు జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ డి ఆర్ డి ఏ వారి ఆధ్వర్యంలో సీడాప్ స్కిల్ డెవలప్మెంట్ సమస్త ద్వారా 90 రోజుల పాటు ఉచిత వసతి మరియు భోజనం మరియు యూనిఫామ్ కాల్ సెంటర్ ఎగ్జిక్యూటివ్ కోర్సులలో అనుభవజ్ఞులైన అధ్యాపకుల ద్వారా ఖచ్చితమైన శిక్షణ ఇచ్చి, కోర్స్ పూర్తి చేసిన అనంతరం సర్టిఫికెట్ తో పాటు ప్రైవేట్ సంస్థలలో ఉద్యోగం కల్పించబడును అని తెలిపారు. అలాగే ఈ శిక్షణ టీటీడీసీ ట్రైనింగ్ సెంటర్ అనంతపురం నందు 3-10-2025 నుండి శిక్షణ ప్రారంభించబడుతుంది అని ఆసక్తి గల అభ్యర్థులుమరిన్ని వివరాలకు సంప్రదించవలసిన ఈ ఫోన్ నెంబర్లను సంప్రదించాలని కోరారు . 7702100238...9182316114

## దుర్గమ్మ అలంకరణలో
# దర్శనమిచ్చిన పరిటాల ఇలవేల్పు



**రామగిరి మేజర్ న్యూస్:** దేవీ నవరాత్రుల సందర్భంగా హిందూ దేవాలయాలలో తొమ్మి ది రోజులపాటు అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వ హించి వారి కృపకు పాత్రులు అవుతుం టారు. రామగిరి మండలం లోని వెంకటాపురం గ్రామంలోని పరిటాల ఇలవేల్పు దైవం ఎల్లమ్మ తల్లి నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా 9వ రోజు సందర్భంగా దుర్గాదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చింది. ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల
# ప్రభుత్వ వైద్యుల సమస్యలు పరిష్కరించాలి

- ధర్మవరం మెడికల్ ఆఫీసర్ల డిమాండ్




**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ప్రభుత్వ వైద్యుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ధర్మవరం హెల్త్ డివిజన్ మెడికల్ వైద్యులు సురేష్, శ్రావణి, దిలీప్, పుష్పలత, సరిత తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంగళవారం నాడు మా డివిజన్ తరఫున పుట్టపర్తిలో కలెక్టరేట్లో నిరసన తెలియజేయడం జరిగిందన్నారు. ఇన్ సర్వీస్ పీజీ కోటాను పునరుద్ధించాలని, టైం బౌండ్ ప్రమోషన్లు అమలు చేయాలని, గిరిజన ప్రాంతాల్లో పనిచేసే వారికి బేసిక్ పే 50 శాతం ట్రైబల్ అలవెన్స్ మంజూరు చేయాలని, నోషనల్ ఇంక్రిమెంట్స్ మంజూరు చేయాలని, చంద్రన్న సంచార్జి కిష ప్రోగ్రాం కింద వైద్యులకు 5000 రూపాయలు అలవెన్స్ ఇవ్వాలని, నేటివిటీ అండ్ అర్బన్ ఎలిజిబిలిటీ సమస్యల పరిష్కారం చేయాలని తెలిపారు. తగినంత స్టాపు నర్సులు లేకపోయినా పీహెచ్సీలను మేము నడిపిస్తున్నామని కఠిన పరిస్థితులను ప్రభుత్వం గమనించాలని తెలిపారు.

# నివాళులర్పించిన వైసిపి ఇన్చా మక్బూల్ అహ్మద్

నల్లచెరువు, మేజర్ న్యూస్ :మండల పరిధిలోని ఓరువాయి గ్రామపంచాయతీ కొత్త కమ్మొరుపల్లి యందు వైకాపా సీనియర్ నాయకులు వెంకటేష్ అనారోగ్యంతో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. విషయం తెలుసుకున్న కదిలి వైయస్సార్సీపి ఇన్చార్జ్ మక్బూల్ అహ్మద్ మృతుని నివాసానికి వెళ్లి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. మృతుని కుటుంబానికి పార్టీ తరఫున అండగా ఉంటామన్నారు. మండల కన్వీనర్ రవికుమార్ రెడ్డి, సీనియర్ నాయకులు నరసింహారెడ్డి, పో రెడ్డి వెంకట్ రెడ్డి, మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి, మాజీ టెంపుల్ చైర్మన్ ఆనంద్ రెడ్డి, వైస్ కన్వీనర్ రఫీ, ఎంపీటీసీ భాస్కర్ రెడ్డి, ఎస్టీ సెల్ నియోజకవర్గ కన్వీనర్ హైటెక్ రమణ నాయక్, ట్రేడ్ యూనియన్ నియోజకవర్గ కన్వీనర్ ఖాదర్ వలీ, ప్రధాన కార్యదర్శులు లక్ష్మీపతి. సలీం ఆదినారాయణ, ఓరువాయి గ్రామ కన్వీనర్ పల్లె వెంకటరెడ్డి, నల్లచెరువు గ్రామ కన్వీనర్ సూర్య శేఖర్ రెడ్డి, నాయకులు ఆనంద్ రెడ్డి. మహేశ్వర్ రెడ్డి. మోహన్. భాస్కర్ నాయుడు, మైనార్టీ నాయకులు బషీర్.జావేద్, రామాంజనేయులు ఎల్లప్ప తదితరులు పాల్గొన్నారు.



## దుర్గాదేవి దేవి అలంకారంలో భక్తులకు దర్శనం

### అన్నదానం చేసిన రమనందన్

**లేపాక్షి మేజర్ న్యూస్ :** ప్రఖ్యాతిగాంచిన లేపాక్షి ఆలయంలో మంగళవారం నాడు దుర్గాదేవి అలంకారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు ఆలయ కమిటీ చైర్మన్ రమనందన్ ఆధ్వర్యంలో శరన్నవరాత్రి వేడుకల్లో భాగంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆలయంలో వెలిసిన దుర్గాదేవికి పండితులు శ్రీనివాసులు, లక్ష్మి నరసింహ శర్మలు పూజలు నిర్వహించారు, అదేవిధంగా యధావిధిగా ప్రతిరోజు జరిగే శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా దుర్గాదేవి అలంకారం నిర్వహించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు దుర్గాదేవి ఆశీస్సులు దుర్గాదేవి పూజ నిర్వహించినట్లు చైర్మన్ రమానందన్ పేర్కొన్నారు, అదేవిధంగా అన్నదాన కార్యక్రమం చేపట్టారు, దీంతోపాటు వీరభద్ర స్వామికి కూడా ప్రత్యేకంగా పూల తో అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు యధావిధిగా ఆలయ చైర్మన్ పూజలు, అన్నదాన కార్యక్రమం చేపట్టారు, ఈ కార్యక్రమం ఈవో నరసింహా మూర్తి ఆధ్వర్యంలో సాగింది.

## ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎంపీ తలారి రంగయ్య



**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** నియోజకవర్గ ప్రజల కు దేవి మాత ఆశీ స్సులు ఎల్లప్పుడూ ఉ ండి, ప్రతి కుటుంబం లో వెలుగు ను నింపు కోవాలని, నియోజకవర్గ ప్రజలందరికీ మాజీ ఎంపీ, కళ్యాణదుర్గం వైసీపీ ఇన్చార్జ్ తలారి రంగయ్య విజయ దశమి శుభాకా ంక్షలు తెలిపారు. నియోజ కవర్గ ప్రజలందరూ మీ కుటుంబాలలో నూతన ఉత్సవాన్ని, పెంపొందించుకొని, ప్రతి కుటుంబంలో, ప్రతి మనిషి ఆధ్యాత్మిక చింతన ఉండి, దేవి మాత ఆశీస్సులు నియో జకవర్గ ప్రజలపై ఉండాలని దేవి మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు తలారి రంగయ్య పేర్కొన్నారు.

## పశు సంవర్ధక శాఖ ప్రణాళిక విభాగం సంచాలకులుగా పదవి విరమణ చేసిన శ్రీనివాస్ గుప్తా





**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణం లోని పశు వైద్యశాలలో ఎన్ శ్రీనివాస గుప్త, ఉపసంచాలకులు గా పనిచే స్తూ, ఇటీవల పశుసంవ ర్ధక శాఖలో ప్రణాళికా విభాగం, సంచాలకులు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, విజయవాడ కార్యాలయం నందు పనిచేస్తూ మంగళవారం పదవీ విరమణ చేశారు. ఎన్ శ్రీనివాస గుప్త మొత్తం 35 సంవత్సరాలు వివిధ హోదాల పశుసంవర్ధ శాఖలో సేవలు అందించారు. 16 సంవత్సరాలు పాటు పశువైద్య సహాయ శస్త్ర చికిత్సలు గాను, 19 సంవత్సరాలు సహాయ సంచాలకులు గాను అతి కొద్ది కాలం ఉప సంచాలకులు గాను పని చేసి మంగళవారం సంచాలకులు పశు సంవర్ధక శాఖ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విజయవాడ కార్యాలయం నందు పదవీ విరమణ చేయుచున్నారు. తన సర్వీస్ లో ఎలాంటి అవినీతి ఆరోపణలకు ఆస్కారం లేకుండా పదవి బాధ్యతలు నిర్వహించారు.

## దేవీ నవరాత్రుల సందర్భంగా ప్రత్యేక పూజల్లో పాల్గొన్న రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డెవలప్మెంట్ డైరెక్టర్ నాగల్లి రాజు దంపతులు





**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో హీరేహాళ్ లో ఉన్న శ్రీ శివలింగారూఢ నమః శ్రీ లలితా త్రిపుర సుందరాయనమః శరన్నవరాత్రి సందర్భముగా శ్రీ శివలింగరూఢ మఠంలోవున్న. శ్రీ లలిత త్రిపుర పరమేశ్వరి అమ్మవారి ఆలయ ప్రాంగణమునందు మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించినారు. తేదీ : 30-9-2025 మంగళవారం రోజున ఉదయం 7 గంటల నుంచి మధ్యానం 1 గంటవరకు. వివిధ పూజా, పఠనము, హోమం, వివిధ పూజ కార్యక్రమాలు జరగును. ఉదయం 7 గంటలకు శ్రీ గణపతి హోమం, నవగ్రహం హోమం మరియు శ్రీదుర్గా పరమేశ్వరి హోమం నిర్వహించబడను. 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటలవరకు మహిళలచే శ్రీలలిత సహస్ర నామ పఠనము మరియు శ్రీ విష్ణు సహస్ర నామ పఠనము చేయుదురు. తదుపరి శ్రీ కన్నికా పూజా రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీ నాగళ్ళి రాజు ధర్మపత్ని శ్రీ మతి పుష్పావతి ఆధ్వర్యంలో నిర్వహించారు. భక్తాదులు అందరూ ఈ పై కనబరిచిన పూజా కార్యక్రమములో పాల్గొని ప్రసాదం స్వీకరించి అమ్మ వారి కృప మరియు శ్రీ శివలింగారూఢ స్వామి వారి కృపకు పాత్రులు కావలెనని వారు కోరారు... కార్యక్రమంలో తెదేపా నాయకులకు బీరుగుడా తిప్పేస్వామి, గంట వెంకటేష్లు, కనికిరి వన్నూరు స్వామి, మాకాశి వెంకటేశులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతి నిలయంలో ఘనంగా ఆయుధ పూజ.. కొనసాగుతున్న వేద పురుష సప్తహ జ్ఞాన యజ్ఞం..



**పుట్టపర్తి మేజర్ న్యూస్:** దేవీ నవరాత్రి వేడుకలలో భాగంగా దుర్గాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆధ్యాత్మిక కేంద్రమైన పుట్టపర్తి ప్రశాంతి నిలయంలో ఆయుధ పూజలు ఘనంగా జరిగాయి. ప్రశాంతి నిలయంలోని సాయి కుల్వంత్ సభ మందిరంలో మంగళవారం ఉదయం శ్రీ సత్య సాయి ట్రస్ట్ సభ్యులు స్వర్ణ రథంతో పాటు శ్రీ సత్య సాయి బాబా వినియోగించిన వాహనాలు, ప్రస్తుతం ట్రస్టు సభ్యులు వినియోగిస్తున్న వాహనాలతో పాటు పలు వాహనాలకు పూజలు నిర్వహించారు. దేవీ నవరాత్రి వేడుకలలో భాగంగా మంగళవారం ఉదయం సాయి కుల్వంత్ సభ మందిరంలో దుర్గాష్టమితో పాటు రుద్ర హోమం, సహస్ర లింగార్చన, సూర్య నమస్కారాలు నిర్వహించారు. అనంతరం శ్రీ సత్య సాయి ట్రస్టు సభ్యులు స్వర్ణ రథంకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సత్యసాయిబాబా వినియోగించిన వాహనాలకు పూజలు నిర్వహించిన అనంతరం పూర్ణచంద్ర ఆడిటోరియంలో జరుగుతున్న వేద పురుష సప్తహ జ్ఞాన యజ్ఞంలో పాల్గొన్నారు. దేవీ నవరాత్రి వేడుకలలో భాగంగా ఐదవ రోజైన మంగళవారం వేద పురుష సప్తహ జ్ఞాన యజ్ఞంలో పాల్గొని మహాక్రతువు నిర్వహించారు. ప్రశాంతి నిలయంలో జరిగిన దుర్గాష్టమి వేడుకలలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. 1. స్వర్ణరథం కు పూజలు నిర్వహించిన సత్య సాయి ట్రస్టు సభ్యులు.. 2. యజ్ఞంలో పూజలు నిర్వహిస్తున్న పండితులు..

## పరిగిలో నవరాత్రుల క్రికెట్ టోర్నమెంట్ ఏర్పాటు చేసిన వడ్డే హనుమయ్య



**పరిగి మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నవరాత్రుల క్రికెట్ టోర్నమెంట్ సవితమ్మ ఆశీస్సులతో టీడీపీ ఆంధ్రప్రదేశ్ వడ్డెర సాధికార సమితి సభ్యులు వడ్డే హనుమయ్య పరిగి మండల యువకులకు దసరా పండుగ సందర్భంగా ఈ టోర్నమెంట్ ఏర్పాటు చేశారు. ఈ క్రికెట్ టోర్నమెంట్ పాల్గొనే యువకులకు మినరల్ వాటర్ సదుపాయం కల్పించారు. ఇందులో 15టీంలు పాల్గొంటున్నాయి దసర పండుగా రోజు ఫైనల్ రోజున మెరిసిన రెండు టీంలకు విన్నర్ మొదటి బహుమతి 15వేలు రన్నర్ టీంకి 7వేల500రూపాయలు అందించనున్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు యువకులు గ్రామస్థులు పాల్గొన్నారు.

## గోపిందేవరపల్లి స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ



**లేపాక్షి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోగల శనివారం పంచాయతీ గోపిందేవరపల్లి స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు నూతనంగా అందిస్తున్న స్మార్ట్ రేషన్ కార్డులను అందించడం జరిగిందని తెలిపారు రాబోయే కాలంలో అవకతవకలు రేషన్ పంపిణీలో ఉండకూడదని స్మార్ట్ రేషన్ కార్డులు అంది స్తున్నట్లు తెలిపారు ఈ రేషన్ కార్డుల ద్వారా ఎక్కడి నుండైనా రేషన్ పొందవచ్చని వారి పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో, వెంకటప్ప, ఈశ్వరయ్య, అనిల్ కుమార్, అశ్వత్తప్ప తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థో విభాగంలో ఘనంగా దుర్గాష్టమి వేడుకలు

### శస్త్ర చికిత్సలు ప్రశాంతంగా సాగాలని అమ్మవారికి వేడుకోలు ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఆర్థో విభాగం హెచ్ ఓ డి డాక్టర్ ఆత్మారాం





**అనంతపురం, మేజర్ న్యూస్ :** దుర్గాష్టమి సందర్భంగా అనంతపురం నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఉన్న ఆర్థో విభాగం శస్త్ర చికిత్స కేంద్రం లో మంగ ళవారం ప్రత్యేకంగా దుర్గాష్టమి వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా అమ్మ వారికి ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు. అమ్మ వారిని అత్యంత అంగ రంగ వైభవంగా అలంకరించారు. ప్రతి ఏటా ఆర్థో విభాగం లో ప్రత్యేక పూజ కార్యక్రమాల ద్వారా ఏడాది పొడవునా శస్త్ర చికిత్సలు అత్యంత ప్రశాంతంగా సాగాలని అమ్మవారిని వేడుకోవడం ఆనవాయితీగా సాగుతోందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్థోవిభాగం హెచ్ ఓ డి డాక్టర్ ఆత్మారాం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విభాగంలోని ఇతర అసిస్టెంట్ ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్లు, వైద్య బృందం, పీజీ వైద్యులు, తదితర వైద్య సిబ్బంది బృందంతో కలిసి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం చిన్న పెద్ద తేడా లేకుండా అమ్మ వారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఆనవాయితీని భవిష్యత్తులో కూడా కొనసాగిస్తామని వారు స్పష్టం చేశారు. అమ్మవారిని అత్యంత అలంకారప్రాయంగా తీర్చిదిద్దారు. ఆర్థోవిభాగం లోని శస్త్ర చికిత్స కు వినియోగించే వైద్య పరికరాలను అమ్మవారి వద్ద ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు రాఘవేంద్ర రాజు, మొహమ్మద్ గౌస్, ఇర్షాద్ అహమ్మద్, స్వాంతన, కిరణ్ కుమార్, పిజి వైద్య బృందం, వైద్య సిబ్బంది, ఆరోగ్యశ్రీ విభాగానికి సంబంధించిన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. వారికి ప్రత్యేక కృతజ్ఞతలను తెలియజేశారు.

# సుప్రీం కోర్టు తీర్పును ఉద్యోగుల పదోన్నతులలో అమలు చేయాలి

### ఆలిండియా ఎస్సీ, ఎస్టీ గెజిటెడ్ అధికారుల సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి వీఎం రవిశంకర్

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** ఓపెన్ క్యాటగిరిలో ఉద్యోగాలు సాధించిన ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులను ఎస్సీ, ఎస్టీ కేటగిరీ కింద పరిగణించకూడదని, సుప్రీమ్ కోర్టు ఇచ్చిన జర్నీల్ సింగ్ - 2 తీర్పు ను రాష్ట్రంలోని సెక్రటేరియట్, అన్ని ప్రభుత్వ శాఖల ఉద్యోగుల పదోన్నతుల లో అమలు చేయాలని ఆల్ ఇండియా ఎస్సీ, ఎస్టీ గెజిటెడ్ అధికారుల సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి వీఎం రవిశంకర్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన స్థానిక ఎన్జీవో హోమ్ లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల పదోన్నతుల అంశంలో జర్నీల్ సింగ్ తీర్పును అనుసరించాలని.. రాష్ట్ర మంత్రు లు నాదెండ్ల మనోహర్, డోల బాల వీరాంజనేయ స్వామి మరియు అనగాని ప్రసాదుల తో ఏర్పడిన మంత్రివర్గ ఉప సంఘాన్ని ఆయన కోరారు. ఓసి, బీసీ ఉద్యోగ సంఘాల డిమాండ్ సుప్రీం కోర్టు తీర్పులకు వ్యతిరేకంగా ఉన్నందున వాటిని పరిగణించాల్సిన అవసరం లేదని తెలిపారు. ఈ సమావేశంలో సభ్యులు సురేష్ పాల్గొన్నారు.

## 5న తిరుపతిలో భక్త కనకదాస విగ్రహ ఆవిష్కరణకు తరలిరండి

### జిల్లా కురబ సంఘం అధ్యక్షులు తుప్పటి ఈశ్వరయ్య పిలుపు



**అనంతపురం మేజర్ న్యూస్:** కురుబల ఆరాధ్య దైవం భక్త కనకదాస నూతన విగ్రహంను తిరుపతి పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఈనెల 5న ఆవిష్కరిస్తున్నట్లు కురుబ సంఘం జిల్లా అధ్యక్షులు దుప్పటి ఈశ్వరయ్య పేర్కొన్నారు. మంగళవారం నగరంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తిరుపతిలో భక్త కనకదాస విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నారని, ఈ కార్యక్రమానికి రాష్ట్రవ్యాప్తంగా కురుబ పెద్దలు హాజరు కానున్నారని, ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కురుబ కులస్తులు పెద్ద ఎత్తున విచ్చేసి విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కురుబ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆవుల కృష్ణయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు బ్యాళ్ల నాగేంద్ర, కురుబ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు పాల్యం కాటమయ్య, రాష్ట్ర ఈసీ మెంబర్ దివిటీ సోమశేఖర్, జిల్లా ఉపాధ్యక్షులు ఆకులేటి అశ్వర్థ, కరే మురళి తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ కార్యకర్తని పరామర్శించిన గుమ్మనూరు ఈశ్వర్



**పామిడి, మేజర్ న్యూస్ :** మండలంలోని కండ్లపల్లి గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు ఉప్పర వన్నూరప్ప కుమారుడు ఉప్పర చిన్న ఆంజనేయులు గత వారం కిందట పెన్నప్ప గుడి వద్ద ప్రమాదవ షాత్తు ద్విచక్ర వాహనం నడుపుతూ జరిగిన ప్రమాదంలో తీవ్రంగా గాయపడి అనంతపురం సన్ రైజ్ హాస్పిటల్ నందు చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న గుంతకల్లు నియోజకవర్గం శాసన సభ్యులు గుమ్మనూరు జయరాం తనయుడు యువనేత పామిడి మరియు గుత్తి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ మంగళవారం సన్ రైజ్ హాస్పిటల్ కి వెళ్లి చిన్న ఆంజనేయులను పరామర్శించి, ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం గుమ్మనూరు ఈశ్వర్ మాట్లాడుతూ మీకు అండగా గుమ్మనూరు కుటుంబం, మరియు టీడీపీ పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ సురేష్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు నాయక్, మాజీ ప్రధాన కార్యదర్శి పల్లె శ్రీనివాసులు, కండ్లపల్లి మాజీ సర్పంచ్ శ్రీనివాసులు, టీడీపీ నాయకులు సత్యనారాయణ రెడ్డి, తిరుపాలు, మండ్ల రాజు, రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## నరసాపురం, ఎర్రగుడి గ్రామంలో మారెమ్మ దేవతలకు పూజలు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలో నరసాపురం, ఎర్రగుడి గ్రామంలో దేవి నవరాత్రుల సందర్భంగా మారెమ్మ దేవాలయాలలో మంగళవారం పూజా కార్యక్రమం నిర్వహించారు. దేవి నవరాత్రుల సందర్భంగా మారెమ్మ దేవతలకు ఉదయం నుండి పూజలు, అభిషేకాలు, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజల, భక్తుల ఆధ్వర్యంలో గౌర సంద్ర మారెమ్మ, మారెమ్మ దేవాలయంలో నిర్వహించి, భక్తులు దేవి పారాయణం భక్తిశ్రద్ధలతో చదివి వినిపించారు. నవరాత్రుల సందర్భంగా దేవతామూర్తులకు రోజుకో అలంకరణతో భక్తులకు దర్శనం కల్పిస్తారు. అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు ఈ కార్యక్రమంలో భక్తులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బూదిగుమ్మలో దుర్గుణాలను దూరం చేసే శ్రీ దుర్గాదేవి అలంకారంలో అమ్మవారు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధి లోని రామసాగరం గ్రామ సమీపంలో ఉన్నబుదిగుమ్మ శ్రీ పద్మావతి వెంకటరమణ స్వామి ఆలయంలో పద్మావతి అమ్మవారు శ్రీ దుర్గాదేవి అలంకారంలో దర్శనమిచ్చారు. దేవి శరన్నవ రాత్రి ఉత్సవాల్లో భాగంగా పద్మావతి అమ్మవారికి మంగళవారం తెల్లవారుజాము నుంచి అర్చకులు వాసుదేవ స్వామి దేవిత మూర్తికి పట్టు వస్త్రాలు, సుగంధ పరిమాణాలతో అందంగా అలంకరించి శ్రీ దుర్గాదేవి రూపంలో కొలువు తీర్చారు. అనంతరం అమ్మవారికి విశిష్ట పూజలు జరిపి, భక్తులకు అమ్మవారినీ దర్శించుకునే అవకాశం కల్పించారు.వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. మంగళవారం పూజా కార్యక్రమాలు చేయించిన అంకంపల్లి బూసి రెడ్డి గారి ముద్దు నీళ్ల గోత్రం హనుమంత రెడ్డి భార్య పద్మావతి, తిమ్మారెడ్డి భార్య సుజాత వారి కుటుంబ సభ్యులు. శ్రీ దుర్గా దేవిని పూజిస్తే మనలో ఉండే దుర్గుణాలను దూర అలవాట్లను పారదోలె దేవి శ్రీ దుర్గా దేవిని పురోహితులు తెలిపారు.

## సచివాలయ ఉద్యోగుల సమస్యలపై అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం



**పామిడి, మేజర్ న్యూస్ :** పామిడి మండలం లోని గ్రామ, వార్డుల సచివాలయాలలో పనిచేస్తున్న ఉద్యోగులు మంగళవారం వారి సమస్యలను తెలుపుతూ సూపర్ సిక్స్ డిమాండ్లు గల వినతిపత్రంను ఎద్దులపల్లి రోడ్డు సర్కిల్లో గల రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాలంటీర్ విధులు అయిన ఇంటింటి సర్వేల నుండి విముక్తి చేయాలి, నోషనల్ ఇంక్రిమెంట్ మంజూరు చేయాలి, ప్రొబేషనరీ సమయంలో రావాల్సిన బకాయిలు తక్షణమే అందజేయాలి, ఆరు సంవత్సరాలు ఒకే పోస్టులో సర్వీసు పూర్తిచేసిన వారికి స్పెషల్ ఇంక్రిమెంట్ మంజూరు చేయాలి, ఏయే శాఖల ఉద్యోగులను వారి మాతృశాఖలో విలీనం చేయాలి. అర్హతకి కలిగిన వారికి ఛానెల్ క్రియేట్ చేసి సీనియారిటీ ప్రకారం పదోన్నతులు కల్పించాలన్న డిమాండ్ల పత్రాన్ని అంబేద్కర్ విగ్రహానికి సమర్పించా రు. ఈ కార్యక్రమంలో పట్టణం, గ్రామాల సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## బీజేపీ ఓట్ల దొంగలను గద్దె దించేవరకు కాంగ్రెస్ పార్టీ పోరాటం ఆగదు



**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** ఏఐసీసీ మరియు ఏపీ సిసి ఆదేశాల మేరకు మంగళవారం కళ్యాణదుర్గం పట్టణంలోని స్థానిక టి సర్కిల్ వద్ద ఓట్ చోర్ – గద్దె చోడ్ సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ప్రజలు పెద్ద ఎత్తున స్వచ్ఛందంగా పాల్గొని బీజేపీ చేస్తున్న ఓటు చోరీను నిరసిస్తూ సంతకాలు చేశారు. ఈ సందర్భంగా కళ్యాణదుర్గం నియోజకవర్గ ఇంచార్జ్ రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా బీజేపీ నాయకులు ఓట్ల చోరీకి పాల్పడుతూ అధికారం చేపట్టి ప్రజలను ఎలా మోసం చేస్తున్నారో రాహుల్ గాంధీ వివరిస్తూ పోరాటం చేస్తున్నారు. రాహుల్ గాంధీ పోరాటానికి మద్దతును కూడగట్టి బీజేపీ చేస్తున్న ఓట్ల చోరీని దేశవ్యాప్తంగా విస్తృతంగా ప్రజలలోకి తీసుకువెళ్లాలని సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ప్రజాస్వామ్య వ్యవస్థను కూని చేస్తూ కేవలం అధికార దాహంతో అడ్డదారుల్లో వివిధ రాష్ట్రాలలో బిజెపి ఓట్ల దొంగతనం చేసిందని, బీజేపీ ఓట్ల దొంగలను గద్దె దించేవరకు కాంగ్రెస్ పార్టీ పోరాటం ఆగదు. బీజేపీని గద్దె దించుదాం రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళ్యాణదుర్గం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పి రాంభూపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు మాల ఎర్రిస్వామి, బ్రహ్మసముద్రం మండల కన్వీనర్ కృష్ణమూర్తి, శెట్టూరు మండల కన్వీనర్ గోవిందప్ప, కుందుర్పి కన్వీనర్ మర్రిస్వామి, కళ్యాణదుర్గం మండలం కన్వీనర్ తిమ్మరాజు, ఈశ్వర్ ప్రసాద్, కరెంటు గోవిందప్ప, కరీం సాబ్, వెంకటరమణ, సురేష్, తమ్మన్న, మంజునాథ్, రవికుమార్, హనుమంతరాయుడు, లింగన్న యాదవ్, పరమేశ్వరప్ప, చిరంజీవి, చాపిరి పరమేష్, మల్లికార్జున, లక్ష్మీనారాయణ, శ్రీరాములు, వెంకటేశులు, నారాయణ, తిమ్మప్ప, వన్నూరుస్వామి, మచ్చన్న, రామూర్తి, శివకుమార్, మారెన్న, కృష్ణమూర్తి, సిద్దప్ప, నారాయణ స్వామి, గిరి, తిమ్మప్ప, వెంకటరమణ, శీనా, రఘు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలలోపే కుల గణన చేపట్టాలి

### రాజకీయ పార్టీల, బీసీ సంఘాల నాయకుల డిమాండ్



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు సిపిఐ పార్టీ కార్యాలయంలో పట్టణ కార్యదర్శి గోపీనాథ్ అధ్యక్షతన అన్ని రాజకీయ పార్టీలతో పాటు బీసీ సంఘాలు మరియు నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ డి జగదీష్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. బిసి నాయకులు సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కామ్రేడ్ బి గోవింద్, వాల్మీకి సంఘం పట్టణ అధ్యక్షులు ఎల్లప్ప, సుంకప్ప, బి మహేష్, సూరి, తెలుగుదేశం మైనార్టీ నాయకులు ఫ్రూట్ మస్తాన్, శంషుద్దీన్, పజులు, వైసీపీ పార్టీ మైనార్టీ పట్టణ అధ్యక్షులు ఖలీల్, బషీద్, వైసిపి పార్టీ కోఆప్షన్ నెంబరు మహబూబ్, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ సురేష్, జిలాన్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ఆలమ్ నవాజ్, ఫిరోజ్ ఖాన్, కాంగ్రెస్ పార్టీ జిల్లా జనరల్ సెక్రెటరీ నబి రసూల్, కాంగ్రెస్ పార్టీ గుంతకల్ నియోజకవర్గ ఇన్చార్జ దల్లాపురం ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు రామంజి, బీఎస్పీ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి శ్రీనివాస్ రాజ్, కురువ సంఘం పట్టణ అధ్యక్షులు సోమశేఖర్, మందాలప్ప, మల్లికార్జున బసిరెడ్డి, యాదవ్ సంఘం అధ్యక్షులు రామ్ రాజు, రజక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దేవేంద్రప్ప, రవి, అడ్వకేట్ బార అసోసియేషన్ నాయకులు నాగ శేషు, కాజా గరీబ్ నవాజ్ కమిటీ అధ్యక్షులు మాలిక్ సాహెబ్, నాయిని బ్రాహ్మన్స్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మీనారాయణ, కట్కే సంఘం పట్టణ అధ్యక్షులు హీరోలాల్, వడ్డే సంఘం నాయకులు సుబ్బరాయుడు, క్రిస్టియన్ ఫోరం సంగం నాయకులు పాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ తెలంగాణ, కర్ణాటక, బీహార్, రాష్ట్రాల తరహాలో జనగణనతో పాటు, కుల గణన చేసి జనాభాకు తగిన రిజర్వేషన్లు ప్రకటించి, స్థానిక సంస్థల ఎన్నికలు జరపాలని, ముక్తకంఠంతో నాయకులు డిమాండ్ చేశారు. అన్ని రాజకీయ పార్టీలు కుల గణనకు మేము వ్యతిరేకం కాదు, అని ప్రకటిస్తున్నప్పటికీ దానిని ఆచరణలో బిజెపి ప్రభుత్వము పెట్టడం లేదు. అందువల్లనే ప్రభుత్వం పైన ఒత్తిడి తేవడానికి సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో అన్ని రాజకీయ పార్టీలు బీసీ సంఘాలు బీసీ ప్రజాప్రతినిధులు సమైక్యమై సదస్సులు రౌండ్ టేబుల్ సమావేశాలు జరపవలసిన పరిస్థితి ఏర్పడినది. అందులో భాగంగానే 4వ తారీఖు అనంతపురంలో పెద్ద ఎత్తున చేపడుతున్న బీసీ సదస్సుకు తరలి రావాలని వక్తలు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి ఎస్ఎండి గౌస్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కె దేవేంద్ర, ఏఐటియుసి మండల కార్యదర్శి జి ఈశ్వరయ్య, సిపిఐ పట్టణ కార్యవర్గ సభ్యులు దాసరి శ్రీనివాసులు, ప్రజానాట్యమండలి పట్టణ కార్యదర్శి పుల్లయ్య, సిపిఐ పట్టణ సమితి నాయకులు డైమండ్ నూర్, మధుబాబు, ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ అధ్యక్షులు వినోదు, మధుబాబు తదితరులు పాల్గొన్నారు.

## పట్టణంలో అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే ఎంఎస్ రాజు



**మడకశిర మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వంలో పట్ట ణంలో జరుగుతున్న అభి వృద్ధి పనులను మంగళవారం ఎమ్మె ల్యే ఎమ్మెస్ రాజు అధికా రులతో కలసి పర్యటిం చారు. పట్టణ అభివృద్ధిలో భా గంగా అంబేద్కర్ సర్కిల్ హిందూ పూర్ రోడ్డు కు ఇరువైపులా జరుగుతున్న డ్రైనేజీ అభివృద్ధి పనులను అదేవిధంగా పాత సంత మార్కెట్ లో నిరుప యంగా ఉన్న రూములను, మున్సిపల్ స్థలాన్ని ఆయన పరిశీ లించారు. అనంతరం ఎన్టీఆర్ సర్కిల్లో చిరు వ్యాపారులను పలకరించి వారి సమస్యలను ఆయన స్వయంగా అడిగి తెలుసుకున్నారు.అనంతరం పాత కర్ణాటక బ్యాంక్ వద్ద నిర్మిస్తున్న నూతన బ్రిడ్జిని పరిశీలించి రాజీవ్ గాంధీ సర్కిల్ లో సంత మార్కెట్ వద్ద డ్రైనేజీ నిర్మాణానికి స్థలాన్ని ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, మండల కన్వీనర్ నాగరాజు, మున్సిపల్ చైర్మన్ న రసింహ రాజు, మున్సిపల్ అధికారు లు, కూటమి నాయ కులు తదితరులు పా ల్గొన్నారు.



# దసరా ఉత్సవాలలో భాగంగా 9వ రోజు మంగళవారం (30-09-2025)








## హనుమద్ వాహనంపై ఊరేగిన అమ్మవారు..

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : దసరా ఉత్సవాలలో భాగంగా 9వ రోజు మంగళవారం అనంతపురం అశోక్ నగర్ శ్రీరామ సమేత సత్యనారాయణ స్వామి దేవాలయంలో మూల విరాట్ లకు చిట్టి గాజులతో అలంకరణ, ఉత్సవ విగ్రహాలను హనుమద్ వాహనంపై ఊరేగించినట్లు ఆలయ ప్రెసిడెంట్ అంబటి పణి రాజు, సానే వెంకట కృష్ణారెడ్డి, బయన్న గారి బద్రి తిరువీధుల జగదీష్, భూపాలం కిషోర్, జయం ప్రకాష్, సంతోష్, పట్టు చీరల రంగనాథ్ కమిటీ సభ్యులు తెలిపారు. నయన మనోహరంగా ఉన్న అమ్మవారిని దర్శించుకునేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థ ప్రసాదాలను వితరణ గావించారు.









# శ్రీవారి బ్రహ్మోత్సవాల దృశ్యమాలిక









## శ్రీవారి ఆలయంలో స్నపన తిరుమంజనం







## చంద్రప్రభ వాహనంపై శ్రీవారు







## వైఎస్ఆర్సిపి నాయకుల చేతుల మీదుగా డిజిటల్ బుక్ పోస్టర్ ఆవిష్కరణ

### కార్యకర్తలకు అన్యాయం జరిగితే డిజిటల్ బుక్ లో నమోదు

బెలుగుప్ప, మేజర్ న్యూస్ : ఉరవకొండ నియోజకవర్గ సమన్వయ కర్త, మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం మండల కేంద్రంలోని బీసీ సెల్ స్టేట్ సంయుక్త కార్యదర్శి శ్రీనివాసులు ఇంటిలో డిజిటల్ బుక్ పోస్టర్లను, పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా ఆవిష్కరించారు. అనంతరం వైసిపి నాయకులు మాట్లాడుతూ.. వైయస్సార్సీపి శ్రేణులను కార్యకర్తలను ఇబ్బంది పెట్టే వారికి భవిష్యత్తులో ఇబ్బందులు తప్పవని వారికి డిజిటల్ బుక్ తో సమాధానం చెప్తామన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పార్టీ నాయకుల పైనా, కార్యకర్తల పైన దాడులు, దౌర్జన్యాలు మితిమీరి పోతున్నాయన్నారు. ఇకపై కూటమి నాయకులు చేసే దౌర్జన్యాలను డిజిటల్ బుక్ లో నమోదు చేసి పార్టీ అధికారంలోకి వచ్చాక ఈ ఫిర్యాదులన్నిటిపై కచ్చితంగా విచారణ ఉంటుందన్నారు. అన్యాయం చేసినవారు ఎక్కడున్నా సరే చట్టం ముందు



నిలబెట్టే చర్యలు వైయస్సార్ పార్టీ తీసుకుంటుంది. కూటమి పాలనలో అన్యాయాలకు అడ్డు అదుపు లేకుండా పోతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు స్టేట్ బిసి సెల్ జాయింట్ సెక్రెటరీ శ్రీనివాసులు, జిల్లా ఉపాధ్యక్షులు శివలింగప్ప, మండల కన్వీనర్ మచ్చప్ప, యూత్ కన్వీనర్ భరత్, బీసీ గ్రీవెన్స్ మండల అధ్యక్షుడు పురుషోత్తం, యూత్ వైస్ కన్వీనర్ సంతోష్ రెడ్డి, ఎస్టీ సెల్ మండల కన్వీనర్ శీనా నాయక్, వైసీపీ నాయకులు గుండ్లపల్లి వెంకటరెడ్డి, కరుణాకర్, గురుమూర్తి, నరేంద్ర, తిప్పు నాయక్, నరసింహారెడ్డి, నరిగన్న, కుల్లాయిస్వామి, రాజు, చిన్న, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కాలువపల్లి పెద్దమ్మ ఆలయంలో దుర్గాష్టమి సందర్భంగా హోమాలు, పూజలు




### అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు

బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని కాలువపల్లి గ్రామంలో వెలసిన పెద్దమ్మ దేవాలయం నందు దుర్గాష్టమి సందర్భంగా పురోహితుడు రామకృష్ణ శర్మ ఆధ్వర్యంలో దేవి శరన్నవరాత్రి సందర్భంగా పెద్దమ్మ అమ్మవారికి ఉదయం నుండి పూజలు, అభిషేకాలు నిర్వహించి అనంతరం దేవాలయం ముందర హోమాలు భక్తుల నడుమ నిర్వహించారు. అనంతరం భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. వచ్చిన భక్తులకు దేవాలయం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## నియోజకవర్గ ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే సురేంద్రబాబు

### ప్రజలు సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని కోరిన ఎమ్మెల్యే సురేంద్రబాబు



కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ : కళ్యాణదుర్గం నియోజకవర్గ ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు ఎమ్మెల్యే సురేంద్రబాబు తెలిపారు. నియోజకవర్గ ప్రజలందరికి దేవి మాత ఆశీస్సులు ఉండి, ప్రతి ఇంట్లో ప్రజలు సుఖ సంతోషాలతో పాటు సుభిక్షంగా ఉండాలని దేవి మాతను ప్రార్ధిస్తున్నట్లు ఎమ్మెల్యే ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రతి కుటుంబంలో దేవి మాత ఆశీస్సులు ఉండాలని, ప్రజలు రైతులు ఉద్యోగస్తులు అనధికారులకు, అధికారులకు విజయదశమి శుభాకాంక్షలు ఎమ్మెల్యే సురేంద్రబాబు తెలియజేశారు.

## చినుకుపడిందంటే చిత్తడే

### ప్రధానరహదారిపై నిలువ ఉన్న మురుగునీరు

### పట్టించుకోని అధికారులు ప్రజాప్రతినిధులు



కుందుర్పి, మేజర్ న్యూస్ : అసలే సీజనల్ వ్యాధులతో ప్రజలు అల్లాడి పోతున్నారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఎక్కడి వాళ్ళు అక్కడే సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు వైద్యపరీక్షలు అందించాలంటూ అపరిశుభ్రత విషయంలో నిర్లక్ష్యం చేయొద్దంటూ జిల్లా అధికారుల ఆదేశాలిస్తున్న ప్పటికీ కొందరి అధికారుల నిర్లక్ష్యంగానో లేక ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడంతోనో ప్రధాన రహదారిపై మురికి నీరు నిలువ ఉండటంతో పాటు ప్రజల రాకపోకలకు ఇబ్బందిగా, పలు రోగాలకు కేంద్రంగా మారింది. మండల పరిధిలోని బెస్తరపల్లి గ్రామంలో ప్రధాన రహదారి పైన సచివాలయానికి దగ్గర్లో, ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం ముందు మురికి నీరు చేరింది. వర్షం వచ్చిందంటే ప్రధాన రహదారిపై ఉన్న ఈ తగ్గు ప్రాంతం నీటితో నిండిపో తుంది. అటు వాహనదారులకు, పాదాచారులకు ఇబ్బందే కాకుండా చుట్టు పక్కల ఉన్న వాళ్ళందరికీ రోగాలను పుట్టించే ప్రాంతంగా మారింది. అనేక మంది ప్రజా ప్రతినిధులు, అధికారులు అదే రహదారి గుండా వెళ్లినప్పటికీ ఆ ప్రాంతాని మట్టితో గుంతలు పూడ్చి పరిశుభ్రంగా ఉంచాలని ఆలోచన రాకపోవడం ఏమిటన్నది ప్రశ్నార్ధకంగా మిగిలింది. ఆరోగ్యం ఉపకేంద్రం ముందే నీరు ఉన్నప్పటికీ సంబంధిత వైద్య ఆరోగ్యశాఖ అధికారుల సైతం దాని గురించి పట్టించుకోకపోవడం ఏమిటన్న విమర్శ కూడా ఉంది. ఏది ఏమైనప్పటికీ ఇప్పటికైనా సంబంధిత అధికారులు ప్రజా ప్రతినిధులు వెంటనే చర్యలు తీసుకుని ఆ మురికి గుంతను పూడ్చి ఆ ప్రాంతాన్ని పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ



చిలమత్తూరు, మేజర్ న్యూస్ : హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు మంగళవారం టీడీపీ, జనసేన కన్వీనర్లు శ్రీనివాస్, ప్రవీణ్ ల ఆధ్వర్యంలో చిలమత్తూరు మండలంలోని సోమఘట్ట పంచాయతీ చెరువుకిందపల్లె గ్రామంలో స్మార్ట్ రేషన్కార్డులను అంజి, సోము చౌక ధాన్యపు డిపో ల వద్ద అందించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి ఏవి రమణ, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ అగ్గి శ్రీనివాసులు, మండల ఉపాధ్యక్షుడు వెంకట శివ, ప్రధాన కార్యదర్శి లక్ష్మణ మూర్తి, వెంకటాద్రి, టీడీపీ మాజీ సర్పంచ్ లక్ష్మీ నరసింహులు, గౌరీ శంకర్, విశ్వనాథ్ రెడ్డి, చంద్రమోహన్, కృష్ణ మూర్తి, ప్రవీణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ల నిర్లక్ష్యంతో యువకుడు మృతి

### వందేమాతరం టీం సభ్యులు ఆవేదన





తనకల్లు, మేజర్ న్యూస్ : తనకల్లు మండల పరిధిలోని చీకటిమానిపల్లి సమీపంలో మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి ప్రాణాలు కోల్పోయాడు. ఎదురు దొనకు చెందిన అనిల్ కుమార్ (35) ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా కంటైనర్ ఢీకొనడంతో తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే వందేమాతరం టీం సభ్యులు స్పందించి బాధితుడిని వారి అంబులెన్స్లో తనకల్లు ప్రభుత్వ ఆసుపత్రికి తరలిం చారు. అయితే అక్కడ డ్యూటీ డాక్టర్లు సమయానికి హాజరు కాకపోవడం, నిర్లక్ష్య ధోరణి ప్రదర్శించడం వల్ల ఆయన ప్రాణాలు కోల్పోయినట్లు టీం సభ్యులు ఆరోపించారు. ఈ సంఘటన పై వందేమాతరం టీం సభ్యులు, గ్రామస్థులు ఆసుపత్రి ముందు ఆందోళన చేపట్టారు. డాక్టర్ల నిర్లక్ష్యం పట్ల నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2018 నుంచి వందేమాతరం టీం తరపున మేము అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. ప్రతి సారి ప్రమాద బాధితులను ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకురాగానే ఇక్కడ డాక్టర్లు సమయానికి అందుబాటులో లేకపో వడం వల్ల ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి ఘటనలు మళ్లీ మళ్లీ పునరావృతం అవుతున్నాయన్నారు. ఇకనైనా ఉన్నతాధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, మంత్రి సత్యకుమార్, ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు తక్షణమే స్పందించి ఆసుపత్రి లోని డాక్టర్ల నిర్లక్ష్యాన్ని అరికట్టి సంబంధిత డాక్టర్లపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. సంఘటన స్థలానికి ఎస్ఐ గోపి చేరుకుని వారితో మాట్లాడి ధర్నా విరమింప చేశారు. ఈ నిరసనలో వందేమాతరం టీం సభ్యులు, బాగేపల్లి అశోక్, జనసేన ఫయాజ్ చందు అశ్వర్థ భార్గవ లతో పాటు గ్రామస్థులు, యువకులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు వాలీబాల్ కిట్ను బహుకరించిన టిడిపి నాయకులు



చిలమత్తూరు, మేజర్ న్యూస్ : మండలంలోని మరువ కొత్తపల్లి యూత్, క్రీడాకారులకు హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జి ఎల్ ఎన్ లక్ష్మీనారాయణ యాదవ్ తన సొంత నిధులు వెచ్చించి వాలీబాల్ కిట్ ను బహుకరించారు. క్రీడాకారులు క్రీడల్లో ప్రతిభ చాటాలని మండలానికి మంచి గుర్తింపు తీసుకురావాలని ఆకాంక్షతో తన సొంత నిధులు వెచ్చించి క్రీడాకారులకు వాలీబాల్ కిట్ ను బహుకరించడం జరిగిందన్నారు.

## 12 వార్డ్ లో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ



హిందూపురం మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమం 12 వ వార్డులో సజావుగా సాగింది. ఈ సందర్భంగా స్థానిక సచివాలయంలో కౌన్సిలర్ రహమత్ బి ఆధ్వర్యంలో రేషన్ కార్డు లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ప్రభుత్వం నూతనంగా అమలుపరిచిన స్మార్ట్ రేషన్ కార్డు ప్రక్రియ ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. అర్హత గల వారందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఇదే విధంగా ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సహాయ సహకారాలతో 12 వ వార్డు లో కనీస మౌలిక సదుపాయాలకు ప్రాధాన్యతిస్తూ ప్రజలకు అందుగా నిలవడం జరుగుతుందన్నారు. త్వరలోనే అవసరమైన చోట సిమెంట్ రోడ్లు, డ్రైనేజీలు కల్వర్టు లు నిర్మించడం జరుగుతుందని కౌన్సిలర్ తెలిపారు, ఈ కార్యక్రమంలో సచివాల సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

## దుర్గమాతగా దర్శనమిచ్చిన వాసవి మాత..



మడకశిర మేజర్ న్యూస్: దసరా విజయదశమి నవ రాత్రులలో భాగంగా సత్య సాయి జిల్లా మడకశిర పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో అమ్మవారిని దుర్గమాతగా ఆలయ అర్చకులు అలంకరించి భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దుర్గామాత అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చిన వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దర్శన భాగ్యం కోసం పెద్ద ఎత్తున ఆలయానికి విచ్చేసిన భక్తులకు అర్చకులు ఫలం పుష్పతీర్థ ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో భక్తాదులతో పాటు ఆలయ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రారంభమైన చింతల రాయుడు బ్రహ్మోత్సవాలు

### స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించిన మున్సిపల్ చైర్మన్ జేసీ

**తాడిపత్రి, మేజర్ న్యూస్:** తాడిపత్రి పట్టణంలోని పురాతన క్షేత్రమైన శ్రీ చింతల వెంకటరమణ స్వామి దేవాలయం నందు బ్రహ్మోత్సవాలు మంగళవారం ప్రారంభమయ్యాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామివారికి, శ్రీ ఆనంద వల్లి అమ్మవారికి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి సతీసమేతంగా పట్టు వస్త్రాల సమర్పించారు. ఈ సందర్భంగా జెసికి ఆలయ మర్యాదలతో పూర్ణకుంభంతో, వేదమంత్రాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామివారిని దర్శించుకున్నారు. దేవాలయ ప్రాంగణం మొత్తం జెసి ఫ్యామిలీ ఆధ్వర్యంలో విద్యుత్ దీపాలతో, రంగురంగుల పూలతో బహు సుందరంగా అలంకరించారు. ఈ సందర్భంగా జెసి కమిటీ సభ్యులతో మాట్లాడుతూ స్వామివారిని దర్శించుకోవడానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యవంతంగా దర్శనం కల్పించాలని సూచించారు. మంగళవారం నుంచి ప్రారంభమై అక్టోబర్ 9 వరకు అంగరంగ వైభవంగా స్వామి వారి బ్రహ్మోత్సవాలు జరగనున్నాయని అర్చకులు మురళి స్వామి తెలిపారు.

## దళితవాడల్లో టీటీడీ దేవాలయాల నిర్మాణంపై రాజకీయం తగదు

### మీడియా సమావేశంలో విశ్వహిందూ పరిషత్ సభ్యులు




రాయదుర్గం, మేజర్ న్యూస్: తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో రాష్ట్రంలోని దళిత వాడల్లో 5వేల దేవాలయాలను నిర్మించాలని నిర్ణయం తీసుకోవడం హర్షణీయం. ఆ నిర్ణయాన్ని మేము స్వాగతిస్తున్నాం .అయితే రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు షర్మిల టీటీడీ చేయసంకల్పించిన కార్యక్రమాన్ని తప్పుబట్టడం తగదని విశ్వహిందూ పరిషత్ రాయదుర్గం శాఖ అధ్యక్షులు మద్దిలేటి సత్యనారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు దేవరెడ్డిపల్లి రాజేష్ లు హితవు పలికారు. కాంగ్రెస్ పార్టీ దళితులను రాజకీయ లబ్ధికోసం వాడుకోవడమే తప్ప, దళితుల అభివృద్ధికి ఏనాడూ పాటుపడలేదని విమర్శించారు. దళితులను దేవాలయాలకు దూరం చేస్తే మతమార్పిడులకు సులభం అవుతుందనే ఉద్దేశ్యంతో ఆమె టీటీడీ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తోందని ఆరోపించారు. పీసీసీ ప్రెసిడెంట్ షర్మిల రాజకీయ ఉద్దేశిత ఆరోపణలు మానుకుని, దేశంలో మెజార్టీగా ఉన్న హిందువుల మనోభావాలను గౌరవించాలని , లేదంటే ఎక్కడికక్కడ నిలదీసి ప్రశ్నించేందుకు హిందూజాతి సమాయత్తం అవుతుందని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వీహెచ్పీ కార్యదర్శి మాదుగొండే మల్లికార్జున పాల్గొన్నారు.

## దసరా నవరాత్రుల సందర్భంగా దుర్గాదేవికి ప్రత్యేక పూజలు..



**మడకశిర మేజర్ న్యూస్:** సత్యసాయి జిల్లా మడకశిర పట్టణంలోని గుట్ట ఆంజనేయస్వామి. ఆలయంలో మంగళవారం 9వ రోజు కావడంతో అమ్మవారికి ప్రత్యేక పూజ నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమానికి పూజా సామాగ్రిని మరియు ప్రసాదం అన్నదానం. దాతలు ముత్యాలమ్మ, అంజినప్ప,లు ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో వీరితో పాటు భక్తాదులు, ఆలయ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

### గాలికొచ్చిన పార్టీని

# గాల్లో కలిపిన ప్రజలు

### అర్హులైన ప్రతి ఒక్కరికి పక్కా ఇల్లు

### మూడు కోట్ల రూపాయల నిధులతో బీటీ రోడ్ నిర్మాణం కు భూమి పూజ చేసిన మంత్రి సవిత



**సోమందేపల్లి, మేజర్ న్యూస్:** ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన రంగుల రెడ్డి, ఐదు సంవత్సరాలలో రాష్ట్రాన్ని రావణ కాష్టం చేశారు.. గాలి కొచ్చిన పార్టీని గాల్లోనే కలిపారని రాష్ట్ర మంత్రి సవిత తెలిపారు. శ్రీ సత్య సాయి జిల్లా సోమందే పల్లి మండలం బుస్స య్య గారిపల్లి లో నూతన బిటి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు. రూ.3 కోట్ల రూపాయలు నిధులతో 9 కిలోమీ టర్లు నిర్మించనున్న నూతన రోడ్డు తో సోమందేపల్లి, గోరంట్ల మండలాల ప్రజలకు ఎంతో అనుకూలమని మంత్రి తెలిపారు. 2024 ఎన్నికల ప్రచారంలో బుసయ్య గారి పల్లి ప్రజలకు మాట ఇచ్చానని, భూమి పూజ చేయ డానికి మీ ఊరికి వస్తా అని నాడు హామీ ఇచ్చానని, ఇచ్చిన మాట ప్రకారం నేడు భూమి పూజ చేశానన్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన రంగుల రెడ్డి రాష్ట్రాన్ని నాశనం చేశారన్నారు. నేను అధికారంలోకి వస్తే పోలవరం పరుగులు పెట్టిస్తా, మెగా డీఎస్సీ విడుదల చేస్తా, సిపిఎస్ రద్దు చేస్తా అంటూ ఎన్నో మాటలు పలికా రని, అవన్నీ కేవలం మాటలకే పరిమితమయ్యాయని మంత్రి సవిత ఆగ్రహం వ్యక్తం చేశారు. 2024 లో జరిగిన ఎన్నికల్లో ప్రజ లు కూటమి ప్రభుత్వా నికి అఖండ మెజార్టీతో గెలిపించి, గాలికొచ్చిన పార్టీని గాలికే పంపా రని, రాష్ట్రంలో జగన్మో హన్ రెడ్డి పార్టీ ప్రతిచోట భూమి పూజలకే పరిమితమయ్యారని, గాలిలోనే తిరుగుతూ ప్రజలకు గాలి మాటలు చెప్పారని, వారు వదిలేసిన పనులను కూటమి ప్రభుత్వం కేవలం 16 నెలల్లోనే పూర్తి చేసిందన్నారు, ప్రజలకు ఎటువంటి కష్టాలు రాకూడదని ఎన్నికల హామీల్లో ఇచ్చిన మాట ప్రకారం సూపర్ సిక్స్ పథకాలను చంద్రబాబు నాయుడు అమలు చేస్తున్నర న్నారు. తల్లికి వందనం ద్వారా ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉన్న అంతమందికి కూడా ఈ పథకం ఇచ్చామని, దీపం 2 కింద ఉచిత సిలిండర్లు అందిస్తున్నామని, స్త్రీ శక్తి పథకం కింద ప్రతి ఆడపడుచుకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం కల్పించా మన్నారు. నేడు ప్రతి పుణ్యక్షేత్రానికి మహిళలు ఎంతో ఆనందంగా వెళ్లి, అమ్మవార్లను దర్శించుకుంటున్నారు. ఇన్ని మంచి పథకాలు పెట్టిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బాగుండాలని ప్రజల కోరుకుంటున్నారు. అన్నారు మంత్రి సవిత, త్వరలో అర్హు లైన అందరికి పక్కా ఇళ్లు నిర్మిస్తామన్నారు. అనారోగ్యాల పాలైన పేద ప్రజలకు, జర్నలిస్టులకు ఇరవై ఐదు లక్షల వరకు ఇన్సూరెన్స్ కల్పించిన ఏకైక ప్రభుత్వం కుటుంబ ప్రభుత్వం అని, ఓవైపు పోలవరం మరోవైపు అమరావతి అభివృద్ధి చేస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి విదేశాల నుండి పరిశ్రమలను తీసుకొ స్తున్న ఘనత సీఎం చంద్రబాబుదన్నారు. యువతకు మంచి భవిత ఇవ్వాలనే ఆలోచనతో విదేశాల నుండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పెట్టుబడులు విరివిగా వచ్చేం దుకు ఎంతో కృషి చేస్తున్నారన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు డొక్కా సీతమ్మ పథకం ద్వారా సూపర్ ఫైన్ రైస్ తో మంచి నాణ్యమైన భోజనం, సర్వేపల్లి రాధాకృష్ణ పేరిట మంచి యూనిఫారం, మంచి షూస్, బెల్టు, పుస్తకాలు అందించిన ఘనత మంత్రి అధినేత నారా లోకేష్ ఔదార్యం అన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు విజన్ ఉన్న నాయకుడని, కక్షలు, పోకుండా రాష్ట్ర అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని, ప్రజల సంతోషాలే ముఖ్య మని ముందుకు వెళు న్నారన్నారు. వైసీపీ పార్టీ అధికారం లో ఉన్నప్పుడు ఎందుకు మెడికల్ కాలేజీల నిర్మాణం చేయ లేదని, ఇప్పుడు కూటమి ప్రభుత్వం పి పి పి విధానం ప్రవేశ పెడుతుంటే దాన్ని లేనిపోని రాద్ధాంతం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రి సవిత, మీరు ఎక్కడ చూసినా నేడు టోల్ గేట్లు, విమానాశ్రయాలు పిపీపీ విధానం లోనే నడుస్తున్నాయని, ఇవేమీ తెలియకుండా రంగులు రెడ్డి అసత్య ప్రచారాలు చేస్తున్నా డని, ఎవరిని చెప్పినా ఏం చేసినా పోలవరం పూర్తి చేసి దాని ద్వారా రాయలసీమకు నీరు అందించి, ఆంధ్రప్రదేశ్ ను స్వర్ణాంధ్రప్రదేశ్ గా నిలబెట్టే సత్తా ఉన్న సీఎం చంద్రబాబు నాయుడు గారిదన్నా రు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.











# కనకదుర్గ నమో నమః ..

### మహిషాసురమర్దిని గా అనంతతేశ్వరి...

### 150 గ్రాముల పుష్పాహారాన్ని బహుకరించిన మంజునాథ్ పద్మజ దంపతులు

### నసనకోట ముత్యాలమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు..

### దుర్గాదేవి అలంకరణలో కొల్హాపూర్ మహాలక్ష్మి...

### పసుపు కొమ్మల అలంకరణలో రేణుక ఎల్లమ్మ...

### భక్తులతో కిటకిటలాడిన దేవాలయాలు..

**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి :** కనకదుర్గ నమో నమః నామస్మరణతో అమ్మవారి దేవాలయాలు శరణ ఘోషతో మార్మోగాయి. శరన్నవరాత్రుల్లో భాగంగా 9వ రోజు దుర్గాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకొని వివిధ దేవాలయాల్లో అమ్మవారు దుర్గామాత అలంకరణలో దర్శన భాగ్యం కల్పించారు. హెచ్ ఎల్ సి కెనాల్ వద్దనున్న అకల్కోట్ కొల్హాపూర్ మహాలక్ష్మి ఆలయంలో అమ్మవారు దుర్గామాతగా దర్శకనించారు. ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. శారదానగర్ శివ బాలయోగి మహారాజ్ ఆశ్రమంలో అనంతేశ్వరి మాత మహిషాసురమర్దిని గా కనిపించారు. అమ్మవారికి దుర్గాష్టమి సందర్భంగా 150 గ్రాముల పుష్పాహారం ను మంజునాథ్ పద్మజ దంపతులు బహుకరించారు. హెచ్ ఎల్ సి కెనాల్ నసనకోట ముత్యాలమ్మ కనకదుర్గమాతగా భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ఆలయ కమిటీ అధ్యక్షులు శేఖర్ బాబు ఆధ్వర్యంలో తీర్థప్రసాదాలు వితరణ గావించారు. ఉమా నగర్ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో అమ్మవారు పసుపు కొమ్మల అలంకరణలో భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు.

## మహిషాసుర మర్దిని అలంకరణలో కన్యకా పరమేశ్వరి అమ్మవారు



**కదిరి, మేజర్ న్యూస్ :** పట్టణంలోని వాసవిమాతాలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మంగళవారం అమ్మవారు మహిషాసుర మర్దిని అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. మహిషాసుర మర్దిని రూపంలో ఉన్న అమ్మవారి అలంకరణను భక్తులకు ఆలయ అర్చకులు వివరించారు.